
రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



# ఓటెత్తిన పల్లెటూర్లు




## రంగారెడ్డి జిల్లాలో 81.76 శాతం పోలింగ్

**165 పంచాయతీలలో ముగిసిన రెండో విడత సంగ్రామం**

**పోలింగ్ బూత్‌ల వద్ద ఉదయం నుంచే సందడి**

**చలికి లెక్కచేయకుండా తరలి వచ్చిన వృద్ధులు, మహిళలు**

**వీల్‌చైర్‌లు లేక పలుచోట్ల అవస్థలు**

**పట్టణాల నుంచి ఓటర్లను స్పెషల్ వాహనాలలో రప్పించిన అభ్యర్థులు**



కేత్తిరెడ్డిపల్లి, కనకమామిడి పోలింగ్ కేంద్రాల తనిఖీకి వచ్చిన కలెక్టర్ నారాయణ రెడ్డి



ఆకుతోటపల్లిలో వీల్‌చైర్ లేకపోవడంతో కర్ర సాయంతో ఓటు వేయడానికి వెళ్తున్న వికలాంగుడు

**రంగారెడ్డి అర్బన్, డిసెంబరు 14, ప్రభాతవార్త :** జిల్లాలో రెండో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా సాగింది. ఆమన్‌గల్లు, తలకొండపల్లి, కడ్తాల్, చేవేళ్ల, షాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్ మండలాల్లో ఆదివారం ఎన్నికలు జరిగాయి. 178 గ్రామ పంచాయతీలలో 13 పంచాయతీలు ఏకగ్రీవం కాగా 165 సర్పంచ్ స్థానాలలోను, 1,530 వార్డులలో 190 ఏకగ్రీవం కాగా 1,340 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. పలు చోట్ల ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొంతమంది చలిలో చంటి పిల్లలతో కలిసి పోలింగ్ కేంద్రానికి వచ్చారు. వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు కుటుంబ సభ్యుల సాయంతో వచ్చారు. దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఓటుహక్కును వినియోగించుకునేందుకు పెద్ద ఎత్తున ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టారు. ఉపాధి కోసం నగరాలు, పట్టణాల్లో ఉన్న ఓటర్లు స్వస్థ లాలకు వచ్చారు. ఉదయం 11 గంటల వరకు 55 శాతంకు పైగా పోలింగ్ నమోదవ్వగా.. 1గంట సమయానికి 81.76 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆమన్ గల్లు 90.21శాతం, చేవేళ్ల 74.6శాతం, కడ్తాల్ 72.05 శాతం, మొయినాబాద్ 84.19శాతం, షాబాద్ 80.77శాతం, శంకర్ పల్లి 85.97 శాతం, తలకొండపల్లి 88.38శాతం పోలింగ్ నమోదు అయింది. రెండవ విడుత పల్లె పోరుకు సబంధించి 22,7883 మంది ఓటర్లు ఉండగా 18,6306 మంది ఓటర్లు పోలింగ్ కేద్రాలకు తరలి వచ్చి తమ గ్రామ పరిపాలకులను ఎన్నుకునేందుకు ఉత్సాహంగా ఓటేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్‌ను అధికారులు పర్యవేక్షి ంచారు. మొయినాబాద్ మండలంలోని కనకమామిడి, కేతిరెడ్డిపల్లి గ్రామలలో పోలింగ్ బూత్‌లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి పరిశీలించారు.

**వీల్‌చైర్‌లు లేక అవస్థలు**

కేతిరెడ్డిపల్లిలో వృద్దులకు వీల్‌చైర్ ఒక్కటే ఉండడంతో వృద్ధులు ఇబ్బందులు పడుతుండడంతో వెంటనే మరొక్కటి ఏర్పాటు చేయాలని అధికారులను అదేశించారు.

దీంతో అధికారులు తక్ష ణమే మరొక్క విల్‌చైర్ ఏర్పాటు చేశారు. వృ ద్ధులను తీసుకొచేందుకు ఆటోలు, కార్లు ఏర్పాటు చేశారు. రాజధానిలో ఉంటున్న ఓటర్ల కోసం ప్రత్యేక వాహనాలు

## ఎరువుల దుకాణంలో భారీ అగ్నిప్రమాదం

**ధారూరు, డిసెంబరు 14, ప్రభాతవార్త:** ధారూర్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ సాయి సీడ్స్, ఎరువుల దుకాణంలో ఆదివారం ఉదయం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు ఎగసిపడగా, క్షణాల్లోనే మొత్తం దుకాణాన్ని కాలిపోయింది. దుకాణంలో భారీగా రసాయన ఎరువులు నిల్వలో ఉండటంతో మంటలు మరింత తీవ్రమయ్యాయి. మంటలు ఎగిసి పడటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అయితే, అప్పుడు ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడం వల్ల ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న ధారూర్ సిఐ రఘురాం ఘటన స్థలానికి సిబ్బందితో కలిసి చేరుకున్నారు. అగ్నిమాపక శాఖ కి సమాచారం అందించగా, సిబ్బంది వెంటనే సంఘటనాస్థలికి చేరుకొని మంటల ు అదుపులోకి తీసుకొచ్చారు. అయితే యజమాని అంజయ్యతో మాట్లాడగా, దుకాణంలో 2 లక్షల వరకు నగదు ఉన్నాయని, దానితోపాటు పాత ఖాతా డైరీ లు మంటలు కాలిపోయాయి అన్నారు. సుమారు 30 లక్షల నుంచి 35 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రభుత్వం చర్యలు తీసుకొని తమ ను ఆదుకోవాలని కోరారు.

# కుద్బుద్దీన్‌గూడలో ఉద్రిక్తత



**దొంగ ఓట్లతో గెలిచారంటూ ప్రత్యర్థి వర్గం ఆరోపణలు**

**ఎన్నిక రద్దు చేయాలని కోరుతూ ధర్నా**

**పోలింగ్ కేంద్రంలో సామాగ్రి ధ్వంసం, చెదరగొట్టిన పోలీసులు**

**విజేత మహ్మద్ పాషాపై ఫిర్యాదు**

**మొయినాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని రెండో విడుత సర్పంచ్ ఎన్నికల్లో కుద్బుధిన్ గూడ గ్రామంలో ఎన్నికల రగడ చోటు చేసుకుంది. గెలుపొందిన అభ్యర్థి వర్గంపై ఓటమి చెందిన ప్రత్యర్థి దొంగ ఓట్లు వేసి గెలిచారంటు ఆరోపణలు చేస్తు ఘర్షణకు దిగారు. వివరాల్లోకి వెలితే గెలుపోందిన అభ్యర్థి తరుపున ఉదయం 10 గంటల సమయంలో ఓటు వేయడానికి వచ్చిన నలుగూరిని వారి పేర్లు వివరాలను అడిగుగా సరైన సమాధానం వారి నుండి రాకపోవడంతో వారిని ఓటు వేయనీయకుండా పోలింగ్ కేంద్రంలో కూర్చొబెట్టారు. మొత్తం గ్రామంలో ఉన్న ఓటర్ల సంఖ్య 1725 అందులో పోలింగ్ అయిన ఓట్లు 1404 ఓట్లు అందులో 17 ఓట్లు రిజెక్ట్ అయ్యాయి, మిగిలిన ఓట్లు సాయంత్రం లెక్కింపులు జరిగాక సర్పంచ్ అభ్యర్థిగా ఇద్దరు పోటీలో ఉన్నారు, మహమ్మద్ పాష ఒంగరపు గుర్తు కు748 ఓట్లు ప్రత్యర్థి ముజాహిద్ ఆలీ కత్తెర గుర్తురు 624 ఓట్లు వచ్చాయి, ఒంగరపు గుర్తు కు ప్రత్యర్థి ముజాహిద్‌ఆలీ పై 124 ఒట్ల ఆదిక్యంతో గెలుపోందగా అందుకు అంగీకరించకుండా పూర్తిగా దొంగ ఓట్లు వేసారంటు ఆరోపిస్తు ముజాహిద్‌ఆలీ కత్తెర గుర్తు వర్గం లడాయికి దిగింది ఇరువర్గాల మద్య ఘర్షణ చెలరేగడంతో పోలీసులు అదుపుచేసేందుకు అక్కడ ఉన్నవారిని చెదరగొట్టారు. అప్పటికి పోలింగ్ కేంద్రంలో పరికరాలను ద్వంసం చేశారు ఓట్‌చోర్ అంటు నినాదాలు చేశారు. ఇది గెలపు కాదని వెంటనే రద్దు చేయాలంటు ధర్నా చేశారు. అక్కడ నుండి ఒడిన అభ్యర్థి వర్గం మొయినాబాద్ పోలీస్టేషన్‌లో పిర్యాదు చేశారు. గ్రామంలో 50 శాతం ఓటర్లు నగరంలో ఉంటారు. గ్రామంలో 1700 పైగా ఓటర్లు ఉంటే అందులో దాదాపు 700 మంది ఓటర్లు హైద్రాబాద్‌లోనే నివాసం ఉంటారు, వారు ఉర్లో ఉండరు, ఎన్నికల సమయంలో మాత్రమే ఓటు వేయడానికి వస్తారు, గెలుపును నిర్ణహించేది హైద్రాబాద్ నుండి వచ్చే ఓటర్లే, వారికి ఉరి సమస్యలు తెలియవు, ఊర్లో అందిరికి ముఖ పరిచయాలు ఉండవు, ఎన్నికల పోటీలో ఉండే వారు మాత్రమే వారిని కలుస్తారు. గ్రామంలో లేని వారు మా గ్రామ భవిష్యత్‌ను ఎలా నిర్ణయిస్తారని నిలదీశారు.

## ఆలూరు బూత్ వద్ద వృద్ధుడు హఠాన్మరణం

**వార్డు మెంబరుగా కుమార్తె పోటీ**

**ఓటు వేసిన అనంతరం**

**కుప్పకూలిన తండ్రి**

**ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే మృతి**



ఆలూరు పోలింగ్ బూత్ వద్ద మృతి చెందిన బుచ్చయ్య

**చేవెళ్ల, డిసెంబరు 14, ప్రభాతవార్త :** అలూరు గ్రామ పంచాయతీ 14వ వార్డులో పోలిపేట రాములమ్మ పోటి చేస్తుండటంతో ఆదివారం నిర్వహిస్తున్న ఎన్నికల్లో ఓటు వేసేందుకు వృద్దుడైన తండ్రి బుచ్చయ్య(70) వచ్చిన అయన ఓటు వెసి పోలింగ్ బూత్ నుండి భయటకు వచ్చి కుప్పకులి మృతి చేందిన సంఘటన చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో చోటుచెసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం ఆలూరు గ్రామ అనుభంద గ్రామమైన వెంకన్నగూడ గ్రామానికి చేందిన బుచ్చయ్య తన ఓటు ను వేసేందుకు ఆలూరులోని పోలింగ్ బూత్‌కు వచ్చారు. 14వ వార్డు మెంబర్‌గా కుతురు రాములమ్మ పోటి చేస్తుండటంతో ఓటు వెసేందుకు అటోలో వచ్చారు. తన ఓటును కుతురు రాములమ్మకు వెసి పోలింగ్ బూత్ భయట నిలబడి ఒక్కసారిగి కుప్పకులిపోయారు.

స్థానికంగా ఉన్న వైద్యులు వెంటనే పరిక్షించగా బుచ్చయ్య మృతి చేందాడని తెలిపారు.

తన తండ్రి బుచ్చయ్య మరణిచండంతో రాములమ్మ కుటంబంలో విషాదం నెలకోంది. రాములమ్మ వార్డు మెంబర్‌గా విజయం సాధించింది. రాములమ్మ వార్డు మెంబర్‌గా విజయం సాధించిన సంతోషం కంటే తండ్రి బుచ్చయ్య మృతి చేందిన విషాదమే మిగిలింది.

## పరాజయాన్ని తట్టుకోలేక గెలిచిన అభ్యర్థి వర్గంపై దాడి

**సింగప్పగూడ గ్రామంలో టెన్షన్ టెన్షన్**

**చేవెళ్ల, డిసెంబరు14, ప్రభాతవార్త :** సింగప్పగూడ గ్రామంలో ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి ఇరువురు రవి, ఎండి ఆలీలు పోటి పడ్డారు. సర్పంచ్‌గా ఎన్నికల్లో ఇటికపల్లి రవీ విజయం సాధించగా, ఎండి అలీ ఓడిపోయారు. ఓడి పోయిన అలీ వర్గం గెలిచిన రవి వర్గంపై దాడి చేసిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ సంతోష్‌రెడ్డి కథనం ప్రకారం సింగప్పగూడ గ్రామానికి చేందిన మెలుగు వెంకటేశ్వర్‌రెడ్డి ఓటు హక్కును వినియోగించుకునేందుకు నగరం నుండి సింగప్పగూడ గ్రామానికి వచ్చి ఓటు వేశారని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ఫలితాల్లో మెలుగు వెంకటేశ్వర్‌రెడ్డి వర్గం సర్పంచ్‌గా రవి విజయం సాధించారని తెలిపారు. ఓడిపోయిన ఆలీ వర్గమైన ప్రమోద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, కుర్షద్, అడ్డు, ఖలీల్, జావిద్, అడ్డు తదితరులో కలిసి ఓడిపోయోందుకు నివే కారణమంటూ వెంకటేశ్వర్‌రెడ్డిపై దాడి చేశారని తెలిపారు. ముకుమ్మడిగా దాడి చేసి గాయపరిచారని, శరిరంపై ముఖంపై, చేతిపై ఇతర బాగాలై దాడి చేసిన గాయపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వర్‌రెడ్డి పిర్యాదు చేశారని తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై కెసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సంతోష్‌రెడ్డి తెలిపారు.



గాయపడిన వెంకటేశ్వర్‌రెడ్డి

## వికారాబాద్ జిల్లాలో 78.30 శాతం పోలింగ్




పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎన్నికల పరిశీలకులు షేక్ యాస్మిన్ బాష

**వికారాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త :** జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం 1 గంటలకు ముగిసింది. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలై ఇంకా కొనసాగుతోంది. గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు సంబరాల్లో మునిగి పోగా.. ఫలితాలు వెలవడిన అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. ఏదిఏమైన రెండవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి, కౌంటింగ్ ప్రక్రియ ను జనరల్ అబ్జర్వర్ షేక్ యాస్మిన్ బాష, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్‌ల తో కలిసి పరిశీలించారు.

2వ విడత పంచాయతీ ఎన్నికలు జిల్లాలోని బంట్వారం, మోమిన్‌పేట్, మర్పల్లి, వికారాబాద్, ధారూర్, కోట్‌పల్లి, నవాబ్‌పేట్ మండలాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాని 7 మండలాల్లో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో 78.30 పోలింగ్ శాతం నమోదైంది. 2,09,847 ఓట్లు ఉండగా, 1,64,303 ఓట్లు పోలింగ్ అయ్యాయని అధికారులు తెలిపారు.

**-డ్రా ద్వారా గెలుపొందిన జైదుపల్లి సర్పంచ్ అభ్యర్థి మౌనిక శ్రీకాంత్**

వికారాబాద్ మండలం జైదుపల్లి గ్రామంలో పంచాయితీ ఎన్నికల బరిలో ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులు హోరాహోరీగా పోటీ పడ్డారు. ఇరువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు అయినప్పటికీ పోటీలో తగ్గేది లేదు అన్నట్లుగా వ్యవహరించారు.

ఈ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి మౌనిక శ్రీకాంత్ కు 331 ఓట్లు రాగా, ప్రత్యర్థి నాగిరెడ్డి కి 330 ఓట్లు వచ్చాయి. ఒక్క ఓటు క్రాసింగ్ ఓటు జరిగినట్లు ప్రత్యర్థి నాగిరెడ్డి ఎన్నికల అధికారులకు అభ్యంతరం తెలిపారు. దీంతో ఎన్నికల అధికారులు రీ కౌంటింగ్ నిర్వహించడంతో ఇరువురికి సమానంగా ఓట్లు వచ్చాయి. దీంతో ఎన్నికల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డ్రా నిర్వహించగా, మౌనిక శ్రీకాంత్ టాస్‌లో గెలిచి సర్పంచ్ పీఠాన్ని దక్కించుకున్నారు.

దీంతో సర్పంచ్ అభ్యర్థి మౌనిక శ్రీకాంత్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు.

బంట్వారం మండలం నాగ్వారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులు హోరా హోరీగా పోటీ పడ్డారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి పట్లొళ్ల భాగ్యమ్మ, ప్రత్యర్థి ఏనుగొండ అలవేలు పై రెండు ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఇలా మరికొన్ని గ్రామ పంచాయితీల్లో సైతం తక్కువ ఓట్ల మెజార్టీతో పలువురు సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందారని అధికారులు తెలిపారు.

## అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని ..

### భర్తను హత్యచేసిన భార్య




వివరాలు వెల్లడిస్తున్న పరిగి డిఎస్పీ శ్రీనివాస్

**పరిగి, డిసెంబరు 14, ప్రభాతవార్త :** అక్రమసంబంధానికి అడ్డువస్తున్నాడని ప్రియుడితోకలిసి భార్య భర్తను పథకం ప్రకారం అంతమొందిచిన సంఘటన వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది.ఆదివారం పరిగి డిఎస్పీ శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం చౌడాపూర్ గ్రామానికి చెందిన కర్రె రత్నయ్య, కర్రె కవితలు భార్యభర్తలు. అయితే ఇదే గ్రామానికి చెందిన దాసరి రామక్రిష్ణతో కవిత గతనాల్లు సంవత్సరాలుగా అక్రమ సంబంధం కొనసాగిస్తోంది.ఈ విషయం ఇటీవలే కవిత భర్త రత్నయ్యకు తెలియగా పెళ్లీడుకొచ్చిన పిల్లలముందు నీచమైన పనులు చేయడం మంచిదికాదని, పద్దతి మార్చుకోవాలని భార్యను మందలించాడు. దీంతో కవితను తన భర్త మందలించిన విషయాన్ని తన ప్రియుడు రామక్రిష్ణకు వివరించగా, అక్రమసంబంధానికి అడ్డువస్తున్న రత్నయ్యను అంతమొందించాలని నిశ్చయించుకొన్నారు. వెంటనే పథకం ప్రకారం కుట్రపన్ని రామక్రిష్ణ ఇప్పాయిపల్లికి చెందిన తన భావమరిది వద్ద ఉన్న ట్రాక్టర్‌ను తీసుకొచ్చి శనివారం ఉదయం సుమారు 6గంటల ప్రాంతంలో తన పొలంవద్ద పశువులకు పాలు పిండేందుకు వెళుతున్న కర్రె రత్నయ్యపై గ్రామశివారులో ఉన్న పీర్లమర్రి చెట్టు ప్రాంతంలో ట్రాక్టర్‌తో తొక్కించాడు.దీంతో రత్నయ్య అక్కడిక్కడే మృతిచెందగా,మృతుడి సోదరుడు దేవయ్య తన అన్న మృతిపై అనుమానం వ్యక్తంచేస్తూ మృతుడి భార్య కవిత,చౌడాపూర్ గ్రామానికి చెందిన దాసరి రమక్రిష్ణపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశాడు. ఈ మేరకు కుల్కచెర్ల పోలీసులు కేసునమోదు చేసుకొని విచారించగా నిందితులు దాసరి రామక్రిష్ణ,కవితలు నేరాన్ని అంగీకరించడంతో వారిని రిమాండ్‌కు తరళించినట్లు వివరించారు.హత్యకు సంబంధించిన కేసును అనతి కాలంలోనే ఛేదించిన పరిగి సిఐ శ్రీనివాస్‌రెడ్డి,కుల్కచెర్ల ఎస్ఐ రమేష్‌కుమార్‌లను డిఎస్పీ అభినందించారు.

## సాంకేతిక నష్టాలకు స్కాడాతో చెక్

### విద్యుత్ సంస్థలో సమూల మార్పులు

**హైదరాబాద్, డిసెంబరు 14,ప్రభాతవార్త:** దక్షి ణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ తమ కార్యకలాపాల్లో సమర్థతను గణనీయంగా పెంచే లక్ష ్యంతో కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ పరిధిలో స్కాడా(సూపర్‌వైజరీ కంట్రోల్ అండ్ డేటా అక్విజిషన్) వ్యవస్థను మరింత విస్తృతంగా అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకోవడం ద్వారా పర్యవేక్షణను కట్టుదిట్టం చేసి, తద్వారా విద్యుత్ నష్టాలను గణనీయంగా తగ్గించాలని సంస్థ యాజమాన్యం భావిస్తోంది. ఈ వ్యవస్థ విస్తరణతో విద్యుత్ సంస్థలో సమూల మార్పులు రానున్నాయి. ప్రస్తుతం ఎంపిక చేసిన కొన్ని ప్రధాన సబ్‌స్టేషన్లు, పట్టణ ప్రాంతాలకు పరిమితమైన స్కాడా వ్యవస్థను, సంస్థ పరిధి లోని అన్ని ముఖ్యమైన 33/11కేవీ సబ్‌స్టేషన్లకు విస్తరించాలని ప్రతిపాదించారు. ఈ విస్తరణతో గ్రిడ్‌లోని ప్రతి కీలక పాయింట్ వద్ద విద్యుత్ ప్రవాహం, వోల్టేజ్, లోడ్ వివరాలు కంట్రోల్ సెంటర్‌కు రియల్ టైమ్‌లో అందుబాటులోకి వస్తాయి. ఎక్కడ సాంకేతిక లోపాలు తలెత్తుతున్నాయి, ఏ ప్రాంతాల్లో విద్యుత్ దుర్వినియోగం జరుగుతోంది అనే అంశాలపై స్పష్టమైన డేటా లభిస్తుంది. లోపాలను త్వరగా గుర్తించి, తక్ష ణమే సరిదిద్దడం ద్వారా విద్యుత్ అంతరాయాల సమయాన్ని తగ్గించవచ్చు. ప్రస్తుతం సంస్థ ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో వాణిజ్య, సాంకేతిక నష్టాలు ఒకటి. స్కాడా వ్యవస్థ యొక్క పూర్తిస్థాయి అమలు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక నష్టాలకు బ్రేక్ వేయడంలో భాగంగా వ్యవస్థ ను ఆప్టిమైజ్ చేయడం, లోడ్ బ్యాలెన్సింగ్ సరిగ్గా

మిగతా 4లో

# బస్సు మిస్సు..జనం కస్సుబుస్సు

**శామీర్‌పేటలో ఆగని పల్లె వెలుగు సర్వీసులు**

**రాజీవ్ రహదారి వద్ద నిరీక్షణ**

**బస్టాప్ వద్ద కాకుండా దూరం వెళ్లి ఆపుతున్న వైనం**

**అందరూ ఎక్కకుండానే రయ్‌మంటున్న బస్సులు**

**ఉరుకులు, పరుగులతో ప్రయాణికుల అవస్థలు**




బస్టాప్‌నకు దూరంగా ఆపటంతో ప్రయాణీకులు పరుగులుతీస్తూ వెళ్లి బస్సు ఎక్కుతున్న దృశ్యం



శామీర్‌పేట బస్టాండ్ వద్ద బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణీకులు




నిత్యం ఇక్కడ ఇలా ప్రమాదం అంచున ప్రయాణం

**శామీర్‌పేట, డిసెంబరు 14, ప్రభాతవార్త :** శామీర్‌పేట బస్టాప్ (వైఎస్ఆర్ విగ్రహం) వద్ద నగరానికి వెళ్లె ఆర్టీసి పల్లె వెలుగు బస్సులు సరిగ్గా ఆపకపోవటం, కొన్ని బస్సులు ఆపినా బస్టాండ్‌కు దూరంగ వెళ్లి ఆపటంతో దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. శామీర్‌పేట రాజీవ్‌రహదారికి పక్కన ఉన్న ఆర్టీసి బస్టాప్ నగరానికి వెళ్లె దారి వైఎస్ఆర్ చౌరస్తా వద్ద ఆర్టీసి బస్‌స్టాప్ ఉన్నా ఆర్టీసి పల్లె వెలుగు బస్సులు బస్టాప్ వద్ద సరిగ్గా ఆపకపోవటంతో ప్రయాణీకులు రాజీవ్‌రహదారిని ఉరుకులు పరుగులు తీస్తూ బస్సులు ఆపక పోవటంతో రాజీవ్ రహదారినే నిలబడాల్సిన పరిస్థితి దాపురిస్తుంది. బస్టాప్ వద్ద బస్సులు ఆపరు. ఆపినా దూరంగా ఆపటం కొంత మందిని ఎక్కించుకుని మరి కొందరిని వదిలేసి వెళ్లటం జరుగుతుంది. దీంతో ఆర్టీసి బస్సుల కోసం ఎదురు చూస్తున్న వారు రాజీవ్‌రహదారిన పడిగాపులు పడాల్సి వస్తుంది. ఇక కొందరు బస్సులు రాక విసుగు చెంది ఆటోలను ఆశ్రయిస్తూ వెళ్లటం జరుగుతుంది. ప్రయాణీకుల కోసం బస్టాండ్ షెల్టర్లు ఉన్నా వాటిని పట్టించుకోకుండ వాటికి దూరంగ బస్సులు ఆపటంతో ప్రయాణీకులను పరుగులు పెట్టిస్తున్నట్లు చెప్పవచ్చు. ఆయా బస్సుల్లో వస్తున్న వారు దిగే వారు ఉన్నా వారి కోసం బస్టాప్ వద్ద కాకుండ బస్టాండ్‌కు దూరంగ వెళ్లి ఆపుతున్నారని, అక్కడి వరకు వెళ్లె సరికి బస్సులు వెళ్లిపోతున్నట్లు పలువురు ప్రయాణీకులు వాపోతున్నారు. ఇక కొన్ని బస్సులు ఖాళీగ వస్తున్నా బస్టాప్‌ల వద్ద ఆపకుండ వెళుతున్నట్లు పలువురు ప్రయాణీకులు పేర్కొంటున్నారు. హకీంపేట్ ఆర్టీసి సిటీ బస్సులు మాత్రం బస్టాప్‌ల వద్ద ఆపి ప్రయాణీకులను ఎక్కించుకుని వెళ్లటం జరుగుతుంది. అయితే గజ్వెల్-ప్రజ్ఞాపూర్, సిద్దిపేట్, మరి కొన్ని ఆర్టీసి డిపోల బస్సులు నగరానికి వెళ్లె బస్టాప్ వద్ద సరిగ్గా బస్సులు ఆపకుండ వెళుతున్నట్లు వారు వాపోతున్నారు. కొన్ని ఆపకపోవటం, మరి కొన్ని ఆపినా ఎక్కువ సంఖ్యలో మాత్రం బస్టాప్ వద్ద కాకుండ దూరంగా ఆపుతున్నట్లు ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదీ ఎక్కువగా మజీద్‌పూర్, అలియాబాద్ చౌరస్తా, శామీర్‌పేట వైఎస్ఆర్ చౌరస్తా, తూంకుంట గ్రామాల వద్ద ఆర్టీసి బస్సుల కోసం నిలబడి ఉంటూ బస్సులు సరిగ్గా ఆపక, ఆపినా దూరుంగ ఆపుతున్నారని అన్నారు. ఇకనైనా ఆర్టీసి డిపోల మేనేజర్లు, ఆర్టీసి ఉన్నతాధికారులు స్పందించి శామీర్‌పేట ఆర్టీసి బస్టాప్ వద్ద, మిగతా ఆయా బస్టాప్ వల్ల నిఘా పెట్టి బస్టాప్ బస్టాండ్ షెల్టర్ల వద్ద బస్సులు ఆపి ఎక్కించుకునే విధంగ చూడాలని పలువురు ప్రయాణీకులు కోరుతున్నారు. రాజీవ్‌రహదారిన అసలే ట్రాఫిక్ రద్దీగా ఉంటుందని వాహనాలు కూడ అతివేగంగ రాకపోకలు కొనసాగటం జరుగుతుందని, బస్టాండ్‌ల వద్ద ఆర్టీసి బస్సులు అన్ని ఆపేలా చూడాలని, ఆర్టీసి అధికారులు నిఘా పెట్టి బస్టాండ్,బస్‌స్టాపులకు దూరంగ బస్సులను ఆపుతున్న డ్రైవర్లపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. కొన్ని ఆర్టీసి ఎక్స్‌ప్రెస్ బస్సులకు స్టాప్ ఉన్నా సరిగ్గా ఆపటం లేదని పలువురు వాపోతున్నారు.

# పల్లె పోరు ప్రశాంతం

## చేవెళ్ల మండలంలో 83.11 శాతం పోలింగ్

### ఒక్క ఓటుతో గెలుపొందిన గుండాల సర్పంచ్ బుచ్చిరెడ్డి

**చేవెళ్ల, డిసెంబరు 14, ప్రభాతవార్త :** చేవెళ్ల మండలంలో ఆదివారం జరగిన రెండవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. చేవెళ్ల మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న ఎన్నికల బూత్‌లను చేవెళ్ల ఎసిపి కిషన్, చేవెళ్ల ఎంపిడిఓ, ఎన్నికల అధికారి హిమబిందులు సందర్శించారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును సక్రమంగా వెసే విధంగా చర్యలు తీసుకున్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీసు బంబోబస్తును ఏర్పాటు చేశారు. పోలింగ్ బూత్‌లోకి ఫోన్‌లను తుకువెళ్లకుండా అధికారులు పోలీసులు గట్టి భద్రత ఎర్పాట్లు చేశారు. చేవెళ్ల మండలంలో 83.11 శాతం మంది ఓటు హక్కును వినియోగించు కున్నారు. చేవెళ్ల మండలంలో మొత్తం 32803 ఓట్లు పోలయ్యాయి. మహిళ ఓట్లు 13592, పురుషులు ఓట్లు 13671 పోలైయ్యాయి. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులకు వసతులను కల్పించారు. ఉదయం 7 గంటల నుండి 1 గంట వరకు ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు. తమ ఓటు హక్కును లైన్‌లో నిలపడి మరి ఓటు వేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు చేవెళ్ల ఎసిపి కిషన్‌గౌడ్ ఖానాపూర్, నాంచేరి, ఆలూరు, కుమ్మెర, ముడిమ్యాల, తోలకట్ల, షాబాద్ పోలింగ్ బూత్‌లను సందర్శించి జనం గుమిగూడ కుండా అదేశాలు జారీ చేశారు. సమస్యాత్మక గ్రామాలల్లో ప్రత్యేకంగా పర్యటించారు.

**అధికారుల ఆకస్మిక తనిఖీలు**

**చేవెళ్ల, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. ఆదివారం చేవెళ్ల డివిజన్‌లోని జరుగుతున్న రెండవ విడుత ఎన్నికల సందర్భంగా కనకమామిడి, కేతిరెడ్డిపల్లి, ముడిమ్యాల, పోతుగల్, షాబాద్, సర్దార్‌నగర్ పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ, చేవెళ్ల ఎంపిడిఓ హిమబిందు, తహసీల్దార్‌లు క్రిష్ణా, గౌతమ్‌కుమాలు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితా ప్రకారం ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలన్నారు. ఏలాంటి తప్పిదాలు జరగకుండా విధులు నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ స్టేషన్ అవరణలో పోటి చేయు సర్పంచి, వార్డుసభ్యుల జాబితానఉ పరిశీంచారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలని స్టేజ్-2 రిటిర్నింగ్ అదికారులను అదేశించారు. పోలింగ్ కేంద్రం అవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికి ఓటు వేసేందుకు అవకాశం ఇవ్వాలన్నారు.ఒంటి గంట తరువాత ఎట్టి పరిస్దితుల్లో పోలింగ్ కేంద్రం గేటు లోపలికి ఎవ్వరిని అనుబతించకూడదని, మద్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారబీంచాలన్నారు. ముందుగా వార్డు సభ్యులకు సంబందించిన ఓట్లు లెక్కించిన తరువాత సర్పంచ్ ఓట్లు లెక్కించాలన్నారు.



ముడిమ్యాల పోలింగ్ బూత్‌ను సందర్శించిన చేవెళ్ల ఎసిపి కిషన్‌గౌడ్, చేవెళ్ల ఎంపిడిఓ, ఎన్నికల అధికారి హిమబిందు




వీల్ చైర్‌లో ఓటు వేసేందుకు వెళ్తున్న దశ్యంను పరిశీలిస్తున్న కలెక్టర్



పోలింగ్ బూత్‌లో రిజిస్టర్‌లను పరిశీలిస్తున్న దృశ్యం

**విజేతలు వీరే..**

చేవెళ్ల మండలంలో 25 గ్రామ పంచాయతీ సర్పంచులకు నామినేషన్‌లు దాఖలు చేశారు. రెండు గ్రామ పంచాయతీలైన చన్‌వల్లి సర్పంచ్‌గా ప్రభాకర్‌రెడ్డి, మిర్జాగూడ గ్రామ సర్పంచ్‌గా పర్వేద సుష్మా మల్లేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 23 గ్రామ పంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో సింగప్పగూడ సర్పంచ్‌గా ఇటికపల్లి రవి, గోల్లగుడ సర్పంచ్‌గా చెవుల నిర్మళ, నాంచేరి సర్పంచ్‌గా పి.అశోక్, ఖానాపూర్ సర్పంచ్‌గా గజ్జగాని సిందూర వెంకటేష్, తలారం సర్పంచ్‌గా లక్ష్మీ ప్రసన్న శేఖర్, బస్తెపూర్ సర్పంచ్‌గా లక్ష్మీ ప్రవీణ్,రేఘుడి ఘనాపూర్ సర్పంచ్‌గా తిప్పని మాదవి రాంరెడ్డి, హస్తేపూర్ సర్పంచ్‌గా జ్యోతి భూపాల్‌గౌడ్, అల్లావాడ సర్పంచ్‌గా జుట్టు లావణ్య యాదయ్య, ఎన్కేపల్లి సర్పంచ్‌గా బోమ్మిడి మహిపాల్‌రెడ్డి, కుమ్మెర సర్పంచ్‌గా చెన్నోల్ల అనురాధ, గోల్లపల్లి సర్పంచ్‌గా శ్రీనివాస్‌గౌడ్, రావులపల్లి గ్రామ సర్పంచ్‌గా రాంచంద్రయ్యగౌడ్, తంగడ్‌పల్లి సర్పంచ్‌గా పామేన రాములు, న్యాలట సర్పంచ్‌గా బుచ్చయ్య, దేవరంపల్లి సర్పంచ్‌గా బచ్చుంగారి మనీల నరహరిరెడ్డి,కౌకుంట్ల సర్పంచ్‌గా బార్లపల్లి మల్లారెడ్డి,అతారం గ్రామ సర్పంచ్‌గా జుట్టు రామస్వామి, ఆలూర్ సర్పంచ్‌గా భాగ్య శేఖర్‌గౌడ్,గుండాల సర్పంచ్‌గా బుచ్చిరెడ్డి, ఈర్లపల్లి మిత్తంగి లావణ్య రాజశేఖర్ గౌడ్, కమ్మెట సర్పంచ్‌గా పద్మమ్మ క్రిష్ణాగౌడ్, ముడిమ్యాల సర్పంచ్‌గా శ్రీనివాస్‌లు గెలుపోందారు. ఇదిలా ఉండగా ఒక్క ఓటుతో గుండాల సర్పంచ్ బుచ్చిరెడ్డి గెలుపోందారు. ఎంతో ఉత్కంఠతో సాగిన గుండాల సర్పంచ్ ఎన్నికల్లో ఒక్క ఓటు విజయం వైపు తీసుకువెల్లింది.



గొల్లపల్లి గ్రామంలో ఓటు వేసిన చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



కౌకుంట్ల గ్రామంలో ఓటు వేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

## పోలింగ్ కేంద్ర్రాల్లో కలెక్టర్ తనిఖీ

**మొయినాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త :** మొయినాబాద్‌లో జరిగిన సర్పంచ్ ఎన్నికల రెండో దశలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది, 19 గ్రామ పంచాయితీలకు ఎన్నికలు జరిగాయి. అధికారులు ఓటర్ల కోసం సురక్షితమైన సజావైన వాతావరణాన్ని కల్పించారు. పోలింగ్ సమయంలో మండలంలోని కేత్తిరెడ్డిపల్లి, కనకమామిడి గ్రామ పోలింగ్ కేంద్రాలను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఐఎస్, సందర్శించారు, పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు, కనకమామిడి పోలింగ్ కేంద్రంలో ఒక్క వీల్ చైర్ ఉండడంతో వృద్ధులకు, వికలాంగులకు ఇబ్బంది కాకుడదని కలెక్టర్ మరొక వీల్‌చైర్‌ను ఏర్పాటుచేయించారు. ప్రశాంతమైన ఎన్నికలు నిర్వహించుకోవాలని తెలిపారు. శాంతి భద్రతలను కాపాడి నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా చూడాలని సంబంధిత వర్గాలందరిని కోరారు. ఆయనతో పాటు చేవెళ్ళ ఆర్డీవో చంద్రకళ, మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్ పాల్గొన్నారు.

## మోత్కుపల్లిలో అత్యధికంగా పోలింగ్

### 89.6 శాతం నమోదు- ఉత్సహంగా పాల్గొన్న ఓటర్లు

**మొయినాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో రెట్టింపు ఉత్సహంతో ఓటర్లు పాల్గొన్నారు, మొయినాబాద్ మండలంలో మొత్తంగా 84.18 శాతం ఓటింగ్ నమోదైంది. అన్ని గ్రామాల్లో ఉదయం 11 గంటల వరకు 65 శాతం ఓటింగ్ దాటింది. సర్పంచ్ ఎన్నిల్లో ఓటర్లు ప్రత్యేక ఉత్సాహం చూపారు. వృద్దులు వికలాంగులకు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు, రెడ్డిపల్లి గ్రామంలో 75ఏళ్ళ వృద్దురాలిని వీల్‌చైర్‌పై తీసుకెల్లి ఓటును వినియోగించుకునేలా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు, కొందరిని ఎత్తుకొని తీసుకెళ్లారు. ఒంటి గంటకే పోలింగ్ గేట్లను బంద్‌చేశారు, మధ్యహనం 1 ఒంటి గంట దాటిన తరువాత ఏ ఒక్కరిని అనుమతించలేదు, అంతలోపు పోలింగ్ కేంద్రంలో ఉన్నవారు ఓటును వినియోగించుకున్నారు. ఒంటి గంట నుండి 2 గంటల వరకు లంచ్‌బ్రెక్‌ను ప్రకటించారు, మొయినాబాద్‌లో మొత్తం 19 పంచాయితీలకు 30250 ఓటర్లు ఉండగా ఇందులో 25466 ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు, అందులో పురుషులు 12838 మంది, మహిళలు 12627 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు, మొత్తం ఓవరాల్‌గా మొయినాబాద్‌లో ఎనభైనాలుగు శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.



రెడ్డిపల్లి గ్రామంలో ఓ వృద్ధురాలిని పోలింగ్ కేంద్రానికి వీల్‌చైర్‌పై తీసుకెళ్తున్న దృశ్యం



రాములును అభినందిస్తున్న కాంగ్రెస్ నాయకులు, అభిమానులు

## శంకర్‌కొండ తండాలో సందడి

### 99 ఓట్ల ఆధిక్యతలో రాములు విజయకేతనం

**ఆమనగల్లు, డిసెంబరు 14, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల పరిధిలోని శంకర్‌కొండతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ మద్దతుదారుడు మండ్లి రాములు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి ఎన్. నరేష్‌పై ఆయన 99 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. మండ్లి రాములు 323 ఓట్లు సాధించగా, నరేశ్‌కు 224 ఓట్లు పోలయ్యాయి. దీంతో మండ్లి రాములు గెలుపును ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించి ధృవీకరణ పత్రం అందజేశారు. మండ్లి రాములు విజయం సాధించడం పట్ల అధికార పార్టీ నేతలు శంకర్‌కొండతండాకు వెళ్ళి పూలమాలలతో అభినందించారు. గెలుపు ప్రకటన తరువాత అభిమానులు తండాలో సందడి చేశారు. రాములును తమ భూజాలపై ఎత్తుకుని ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో గుర్రం కేశవులు, వస్పుల మానయ్య, కాలె మల్లయ్య, కృష్ణానాయక్, వస్పుల శ్రీశైలం, అలీమ్, గుండ్రాతి కుమార్‌గౌడ్, కొప్పు రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

## అన్ని విధాల అండగా నిలుస్తా

### కొత్త సర్పంచ్‌కు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి భరోసా

**కేశంపేట డిసెంబరు 14 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట, గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ హైమావతి జగదీశ్వర్ అప్ప, చౌలపల్లి ఉప సర్పంచ్ గా ఎన్నికైన వీరేశంలకు కాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామల అభివృద్ధికి అన్ని విధాల అండగా నిలుస్తామని ప్రభుత్వ సహకారం అందెలా చూస్తామని చౌలపల్లి హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ సహకారం ఎల్లవేళలా అందుతుందని నూతన సర్పంచులుగా సంచల విజయం సాధించినందుకు ఆయన అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంకల చెన్నయ్య, వాసు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉదయం నుంచే.. ఉత్సాహంగా

### ఆమనగల్లులో 90.25 శాతం

**ఆమనగల్లు, డిసెంబరు 14, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గంలో రెండవ విడతలో జరిగిన ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి మండలాలో ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికలు ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసాయి. ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల మూడు మండలాల్లో మొత్తం 70 సర్పంచు, 594 వార్డుల స్థానాలు ఉన్నాయి. వీటిలో 6 సర్పంచు స్థానాలు, 121 వార్డులు ఇప్పటికే ఏకగ్రీవం అయ్యాయి. ఆమనగల్లు మండలంలో ఒకటి, తలకొండపల్లి మండలంలో 3, కడ్తాల మండలంలో 4 సర్పంచు పదవులు ఏకగ్రీవమయ్యాయి. దీంతో ఆమనగల్లు మండలంలో 12 సర్పంచు, 92 వార్డులు, కడ్తాల మండలంలో 21 సర్పంచు, 158 వార్డులు, తలకొండపల్లి మండలంలో 29 సర్పంచులు, 223 వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఉదయం 7 గంటల నుండే పోలింగ్ మొదలయ్యి ఒంటిగంటవరకు కొనసాగింది. పలు గ్రామాల్లో ప్రజలు ఉదయమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. వలస ఓటర్ల రాకతో అన్ని గ్రామాలు ప్రజలతో సందడి నెలకొంది. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తును నిర్వహించగా, స్థానిక సిఐ జానకిరాంరెడ్డి, ఎస్సై బి. వెంకటేశ్‌లు. షాద్‌నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ పోలెపల్లి పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. యువతతో పాటు వృద్దులు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో అదనపు భద్రతతో బందోబస్తును నిర్వహించారు.

**ఆమనగల్లు మండలంలో....**

మండల పరిధిలో 13 పంచాయతీలు, 112 వార్డులు ఉన్నాయి. వీటిలో కోనాపూర్ పంచాయతీ సర్పంచు పదవితోపాటు మొత్తం 20 వార్డుల స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవమయ్యాయి. దీంతో 12 సర్పంచులు, 92 వార్డు సభ్యులకు ఎన్నికలు నిర్వహించారు. 12 పంచాయతీల సర్పంచుల పదవులకు 41 మంది అభ్యర్థులు, 92 వార్డులకు 279 అభ్యర్థులు పోటిపడ్డారు. మండల వ్యాప్తంగా మొత్తం 14712 ఓటర్లు ఉండగా 13272 మంది ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. దీంతో పోలింగ్ ముగిసే సరికి ఆమనగల్లు మండలంలో 90.25 శాతం ఓటింగ్ నమోదయింది.

**కడ్తాల మండలంలో..**

మండల పరిధిలో 24 పంచాయతీలు, 210 వార్డులు ఉన్నాయి. వీటిలో 4 పంచాయతీలు, 52 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. మిగతా 20 పంచాయతీల సర్పంచు పదవులకు 63 మంది అభ్యర్థులు, 158 వార్డులకు 453 మంది పోటీ పడ్డారు. మండల పరిధిలో 31444 మంది ఓటర్లు ఉండగా 22656 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 72.05 శాతం ఓటింగ్ నమోదయింది.

**తలకొండపల్లి మండలంలో....**

మండల పరిధిలో 32 పంచాయతీలు, 272 వార్డులు ఉన్నాయి. వీటిలో మూడు సర్పంచు పదవులు, 49 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. దీంతో 29 సర్పంచు, 223 వార్డుల స్థానాలకు ఎన్నికలు జరిగాయి. 36547 మంది ఓటర్లు ఉండగా అందులో 32302 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 88.38 శాతం ఓటింగ్ నమోదయింది.




ఖానాపూర్ గ్రామంలో కుటుంబ సభ్యులతో ఓటు వేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి



ఆమన్‌గల్లు మండలంలో క్యూలైన్‌లో ఓటర్లు



ఆకుతోటపల్లిలో ఓటు వేయటానికి వస్తున్న 90 ఏళ్ల వృద్ధురాలు



రామ్‌నుంత తండాలో ఓటు హక్కు వినియోగించుకున్న ట్రాన్స్ జెండర్ కోకిల



కోనాపూర్ ఆమనగల్లులో ఓటు హక్కు వినియోగించుకున్న కోనాపూర్ ఏకగ్రీవ సర్పంచ్ బెల్లంకొండ శ్రీలత

## అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తాం

### సన్మాన సభలో కొత్త సర్పంచ్‌లు హామీ

**కొత్తూర్, డిసెంబరు 14 ప్రభాతవార్త :** రెడ్డిపాలెంలో నూతన సర్పంచులు ఉప సర్పంచులకు ఘన సన్మానం జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరు. కొత్తూరు మండలంలోని మల్లాపూర్, మల్లాపూర్ తాండ, మక్తగూడ గ్రామ పంచాయతీలకు ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచులు చిట్టేడి నరసింహారెడ్డి, బోకుల శ్రీరాములు, మీనాక్షి దశరత్ నాయక్‌లకు అలాగే ఉప సర్పంచులు రాములు గౌడ్, శంకర్ నాయక్‌లకు రెడ్డిపాలెం గ్రామస్తులు ఘనంగా సన్మానం, నూతన సర్పంచులు, ఉప సర్పంచులు మరియు మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డిని గ్రామస్తులు పూలమాలలు, శాలువాలతో సత్కారం. అనంతరం రెడ్డిపాలెం గ్రామస్తులు నూతన సర్పంచుల గౌరవార్థం అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి ప్రజాప్రతినిధులు-ప్రజల సమన్వయంతోనే సాధ్యమవుతుందన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు గ్రామ సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని, గ్రామాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రజలు కూడా రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధిలో భాగస్వాములై సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు నాయకులు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి ప్రజల సహకారంతో సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చేలా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు జయేందర్ రెడ్డి, స్వాతి రాజేష్, బీ. జర్జీ రెడ్డి, మాజీ సర్పంచులు కట్నా రాజు, రవి నాయక్, రాజు గౌడ్‌తో పాటు రెడ్డిపాలెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గెలిపే ముఖ్యం కాదు..సేవ చేస్తేనే సార్థకత

**కొత్తూరు, డిసెంబరు 14 ప్రభాతవార్త:** సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచన. కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ తన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. ఆదివారం షాద్‌నగర్‌లోని తన నివాసంలో సర్పంచ్ ఎర్రోళ్ల జగన్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గెలుపే లక్ష్యంగా కాకుండా గ్రామా భివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని సూచిం చారు. గ్రామంలో ఎదురయ్యే ప్రతి సమస్యను ప్రజలతో కలిసి పరిష్కరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులదని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గ్రామంలో శుభ్రత, పారిశుద్ధం, త్రాగునీరు, విద్యుత్, రహదారులు వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేస్తే గ్రామం ఆదర్శంగా మారుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగారం సురేష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఎర్రోళ్ల జగన్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను సన్మానిస్తున్న కాంగ్రెస్ నేత తిరుపతిరెడ్డి

## గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

**కొడంగల్, డిసెంబరు 14, ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధికి నూతనంగా ఎన్నికైనా సర్పంచ్‌లు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు.ఇటీవలే మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను ఆదివారం కొడంగల్‌లో తన నివాసంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతుండడంతో కొడంగల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేశారని పేర్కొన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని ప్రస్తుతం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కొడంగల్ నియోజకవర్గంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, అందులో భాగంగా గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. కొడంగల్ మండలంలోని గ్రామాల్లో కావాల్సిన అభివృద్ధి పనులకు సంభందించి తనను సంప్రదిస్తే అభివృద్ధి పనులకు తాను ఎల్లప్పుడు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యుసుఫ్, కాంగ్రెస్ నాయకులు ఆనంద్‌రెడ్డి, సంజీవరెడ్డి, ఏఎంసీ చైర్మేన్ అంబయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్, కొడంగల్ నయ్యూం, టీ.భీమయ్య, కన్నం శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సాయిరెడ్డి, నాగప్ప, శివప్పలతో పాటు నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## యువత రాజకీయంగా మరింత ఎదగాలి

**రంగారెడ్డి (శంషాబాద్), డిసెంబరు 14, ప్రభాతవార్త:** రాజకీయాలకతీతంగా పాలమాకుల సర్వతో అభివృద్ధికి తన వంతు అన్ని విధాల సహకారం అందించినట్లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. శంషాబాద్ మండలం పాలమాకుల్ నూతన సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ విజయోత్సవ పౌర సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్‌తో పాటు నూతన కార్యవర్గం, గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ యువత రాజకీయాలలో రాణించడము హర్షదాయకమని అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు ఎంతో మేలు, ప్రయోజనకరంగా ఉన్నాయని వివరించారు. శంషాబాద్ మండలంలో 12 పంచాయతీలు కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేసిందని వివరించారు. నూతన కార్యవర్గము, ప్రజలు సమైక్యంగా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చించడంలో అండగా నిలవాలని తెలియజేశారు. సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అహర్నిశలు కృషి చేస్తూ గ్రామ సమస్యల పరిష్కారము, మౌలిక సదుపాయాల కోసం ఆలు పేరుగాని పోరాటం చేస్తానని వెల్లడించారు. ప్రజల అండదండలతో భవిష్యత్తులో మరింత ముందు అడుగు వేసేందుకు కృషి చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంషాబాద్ మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా, మహేందర్ రెడ్డి, నేరేట్ రాజు, ఉప సర్పంచ్ గూడ కుమార్, బి. బేగం, నీరజా , రాకేష్, అజయ్ , ప్రవీణ్, నర్సింగ్ రావు, చంద్రశేఖర్ , ప్రేమ్ కుమార్, దశరథ ,సుభాష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



పాలమాకుల్ నూతన పాలకవర్గాన్ని అభినందిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## నేడు అయ్యప్ప స్వామి సామూహిక మహాపడిపూజ

**కొడంగల్, డిసెంబరు 14, ప్రభాతవార్త :** కొడంగల్ పట్టణ శివారులోని బండల ఎల్లమ్మ దేవాలయం దగ్గర గల అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం శ్రీ అయ్యప్పస్వామి సామూహిక మహా పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప సేవా సమితి,శ్రీఅయ్యప్ప ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు డాక్టర్ రవీంద్రయాదవ్,గురుస్వామి ఉమాపతిగౌడ్‌లు తెలిపారు.సోమవారం ఉదయం 9 గంటల నుండి దేవాలయంలో సామూహిక మహా పడిపూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు,అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందుకుగాను కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాలకు చెందిన అయ్యప్పస్వామి భక్తులు,ప్రజలు స్వామివారి మహాపడిపూజలో పాల్గొనాలని కోరారు.

## ఆలయ ప్రగతికి విరాళం

**శంకర్‌పల్లి, డిసెంబరు 14, ప్రభాతవార్త :** శంకర్‌పల్లిలోని అయ్యప్ప ఆలయ అభివృద్ధి కోసం రూ.16,550 విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా గురుస్వామి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇరుముడిలోని డబ్బులు ప్రతి ఏటా శబరిమల ఆలయంలో ఇవ్వడం జరుగుతుందని కానీ శంకర్‌పల్లి అయ్యప్ప ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవాలన్న ఉద్దేశంతో ఆ డబ్బులను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారన్నారు. స్థానికంగా అయ్యప్ప మాలధారణ చేస్తున్న భక్తులు శబరిమలలో ఇచ్చే ఇరుముడి డబ్బులను స్థానిక ఆలయ ప్రగతికి ఇవ్వాలని కోరారు.




## విద్యార్థులకు సెల్‌ఫోన్‌లు దూరంగా ఉంచండి

**కొడంగల్ రూరల్, డిసెంబరు 14 (ప్రభాతవార్త):** కొడంగల్ పట్టణం లోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో ఆదివారం విద్యార్థి తల్లి దండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డి.వీ.నరేశ్‌రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధవహించాలన్నారు. విద్యతోనే ఏదైనా సాధ్య పడుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల బాధ్యతగా ఉంటూ పరీక్షల్లో మంచి మార్కులు సాధించేలా ప్రోత్సహించా లన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన ఎస్ఎ 1 పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన వారికి ప్రగతి పత్రాలు, ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.లక్ష్మి వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతి

**ఘట్‌కేసర్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** పట్టాలు దాటుతున్న గుర్తుతెలియని మహిళ రైలు ఢీకొని మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ సమీపంలోని ఓఆర్ఆర్ వంతెన వద్ద ఆదివారం ఉదయం గుర్తుతెలియని మహిళ డౌన్‌లైన్ పట్టాలు దాటుతుండగా రైలునెంబర్ 12757 ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టింది. దీంతో మహిళకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందింది. ఈప్రమాదంపై సికింద్రాబాద్ ఎస్ఎస్ డివై నుంచి సమాచారం రావడంతో జిఆర్‌పి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతిచెందిన మహిళ గులాబి, నలుపు రంగు నైటీ ధరించి ఉందని, కుడిభుజంపై పుట్టుమచ్చ ఉందని శవాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని మృతురాలు వివరాలు తెలిసిన వారు సెల్ 9440083160, 87012685851 లకు సమాచారం ఇవ్వాలని జిఆర్‌పి ఎస్‌హెచ్‌ఓ సూచించారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

**జిల్లేడు చౌదరి గూడెం, డిసెంబరు 14, ప్రభాతవార్త :** నూతనంగా గెలుపొందిన సర్పంచ్ లు అందరూ తమ గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ అన్నారు. ఆదివారం జిల్లేడు చౌదరి గూడెం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఎమ్మెల్యే వెల్లోపల్లి శంకరు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతన సర్పంచులకు శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వస్తున్న నిధులను వృధా చేయకుండా గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచాలని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం అనేక నిధులు మంజూరు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**ప్రజలకు అందుబాటులో ఉండాలి**

గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లేడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన నూతన సర్పంచులు మాజీ ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గారికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంగాపూర్‌లో సర్వత్రా చర్చనీయం


**..ఆమె గడప దాటలేదు**

**.. ప్రచారం చేయలేదు**

**..తెగించి పోరాడి తల్లిని సర్పంచ్ చేసిన తనయుడు**

**..అన్ని తానై తల్లిని రెండో సారి గెలిపించుకున్న ఒకే ఒక్కడు**

**నందిగామ, డిసెంబరు 14, ప్రభాతవార్త :** తన తండ్రి ఆశయం నెరవేర్చడం కోసం 80 ఏళ్ల వృద్ధురాలైన తన తల్లిని సర్పంచ్ గా బరిలో దించి అన్నీ తానై నడిపించి తల్లిని సర్పంచ్ చేసి రంగపూర్ లో ఒకే ఒక్కడుగా సంచలనం సృష్టించాడు. నందిగామ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన గోవు రవికుమార్. పంచాయతీ ఎన్నికల్లో రంగాపూర్ సర్పంచ్ బీసీ మహిళ జనరల్ కేటాయించారు.



**రంగాపూర్ సర్పంచ్‌గా గెలిచిన గోవుఅంజమ్మ**

అంది వచ్చిన అవకాశాన్ని జారవిడవకుండా తన తల్లి గోవు అంజమ్మ ను సర్పంచ్ గా నామినేషన్ వేయించారు. ప్రత్యర్థి వర్గం వృద్ధురాలు ఎందుకు నామినేషన్ విరమించుకోమని ప్రాదేపడ్డారు. ససేమిరా ఒప్పుకొని రవికుమార్ తన తల్లిని గడప దాటకుండా.. ప్రచారం చేయకుండా అన్ని తనై తన అనుచర వర్గంతో నడిపించాడు. ప్రత్యర్థి వర్గం కాంగ్రెస్ బలపరిచిన ఆకుల స్వప్న సర్పంచ్ అభ్యర్థిగా పోటీపడ్డారు.

ఆమె భర్త జ్ఞానేశ్వర్ భార్య గెలుపు కోసం బందు, బలగాలను కూడగట్టుకుని విశ్వ ప్రయత్నాలు చేశారు. నువ్వా నేనా రీతిలో ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి ఆకుల స్వప్న పై అంజమ్మ 55 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కృషి, పట్టుదల, సాధించాలనే తపన ఉంటే , ఏదైనా సాధించవచ్చునని నిరూపించిన గోవు రవికుమార్ యువతకు ఆదర్శమయ్యారు. అన్నీ తానై ముందుకు నడిపి తల్లిని సర్పంచ్ చేసుకున్న గొప్పతనాన్ని రంగాపూర్ తో పాటు మండలంలో సంచలనం సృష్టించింది.

## పూడూరు పేరుతో జిహెచ్ఎంసి వార్డును ఏర్పాటు చేయాలి

### మల్కాజ్‌గిరి ఎంపికు వినతి పత్రం అందజేత

**మేడ్చల్, డిసెంబరు 13, ప్రభాతవార్త :** పూడూరు పేరుతో జిహెచ్ఎంసి డివిజన్ వార్డును ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని పూ దూరు గ్రామస్తులు కోరారు. వార్డును ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కోరుతూ మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేం దర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్‌లకు వేర్వేరుగా కలిసి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ నాయకులు మాట్లాడుతూ మేడ్చల్ మున్సిపాలిటీని రెండుగా విభజించి మేడ్చల్, కిష్టాపూర్ పేర్లతో రెండు వార్డులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందని కాని కిష్టాపూర్ పేరుతో డివిజన్ వార్డును ఏర్పాటు చేయడం పట్ల తాము అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. పూడూరు గ్రామానికి 3500 ఎకరాల రెవెన్యూ భూముల విస్తీర్ణం ఉందని, గ్రామంలో 4200 మంది ప్రజలు నివసిస్తున్నారన్నారు. దీంతోపాటుగా 14 గ్రాములకు కేంద్రంగా ఆదర్శ రైతు సేవా సహకార కొనసాగుతుందన్నారు. గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పల్లె దవాఖాన, వెటర్నరీ ఆసుపత్రి ,పోస్ట్ ఆఫీస్, గ్రంథాలయంతో పాటు అద్భుతమైన వార్డు ఆఫీస్ ఉందన్నారు. పూడూరు గ్రామంతో పోల్చితే కిష్టాపూర్‌లో తక్కువ మంది ఓటర్లు, జనాభా ఉందని, రెవెన్యూ విస్తీర్ణం సైతం పూడూరు కన్నా



**మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌కు వినతి పత్రం అందజేస్తున్న పూడూర్ గ్రామ నాయకులు**

చిన్నదని తెలిపారు. కిష్టాపూర్ మేడ్చల్ కు అనుబంధ గ్రామంగా కొనసాగుతూ వచ్చిందని అన్ని విదాల పూడూర్ కన్న చిన్నదిగా ఉన్న కిష్టాపూర్ కాకుండా పూడూర్ పేరుతో వార్డును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాలబాపని నర్సింహారెడ్డి, మాజీ సొసైటీ ఛైర్మన్ సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సింగరేణి పోచయ్య, నీరుడి రఘు, మాజీ సొసైటీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తాళ్ళ జనార్ధన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు తుపాకుల కృష్ణ, గ్రామస్తులు పుట్నాల నర్సింహా, భాస్కర్ రెడ్డి, అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేటలో ఫ్లైయిట్ రెస్టారెంట్

**..ఒకేసారి 120 మంది వినోదం**

**...ప్రాంగణంలో పిల్లలకు ఆట పరికరాలు, గార్డెన్**

**శామీర్‌పేట, డిసెంబరు 14, ప్రభాతవార్త :** శామీర్‌పేట అంటేనే పెద్ద టూరిస్ట్ ప్లేస్ అని, ఈ పెద్ద చెరువు పక్కనే ఫ్లైయిట్ రెస్టారెంట్‌ను ప్రారంభించుకోవటం చారిత్రాత్మకమని దీంతో పెద్దలకు, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందుతుందని, టూరిస్ట్ సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినట్లు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా రాజీవ్‌రహదారి వద్ద పిస్తా వెనక గల స్థలంలో ఫ్లయిట్ రెస్టారెంట్ (ఫ్లయ్ హైదరాబాద్)ను ఆయన ప్రారంభించారు. మల్లారెడ్డి ఫ్లయిట్ సిటీ హైదరాబాద్ రెస్టారెంట్ ప్రారంభం కావటంతో అందరి దృష్టి దానిపై పడింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ ఫ్లయిట్ రెస్టారెంట్‌లో ఒకేసారి 120మంది కూర్చుని వినోదాన్ని పొందనున్నారు. హైదరాబాద్‌కు చేరువలో ఉన్న శామీర్‌పేట ప్రాంతంలో మొదటి సారి ఫ్లైట్



**అలియాబాద్ చౌరస్తా వద్ద ఫ్లయిట్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి,పాల్గొన్న పలువురు నాయకుల దృశ్యం**




**అలియాబాద్ చౌరస్తా వద్ద ఫ్లయిట్ రెస్టారెంట్ (ఫ్లై హైదరాబాద్) ప్రారంభమైన దృశ్యం**

రెస్టారెంట్ రావటం శుభపరిణామమని, ఈ ప్రాంగణంలో పిల్లలకు ఆట పరికరాలు, గార్డెన్, గేమ్స్ ఆట కార్ట్స్, పలు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. సరసమైన ధరలకు, నాణ్యమైన ఆహారం అందిరికి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ప్రజలు వినోదం పొంది ఎంజాయ్ చేయాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి సూచించారు. ఫ్లైట్ ఎక్కని వారు మధ్య, చిన్నతరగతుల వారు( ఫ్లై హైదరాబాద్) ఫ్లయిట్ రెస్టారెంట్‌ను ఎక్కి వినోదాన్ని పొంది ఎంజాయి చేయటానికి సౌకర్యంగా మారింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ నాయకులు సిహెచ్ మహేందర్‌రెడ్డి, సిహెచ్ భద్రారెడ్డి, డిసిఎంఎస్ వైస్‌ఛైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, శామీర్‌పేట మాజీ జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, మాజీ ఎంపిపి నాలిక యాదగిరి, శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.మోహన్‌రెడ్డి, మూడుచింతలపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, తూంకుంట మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు పి.సతీష్‌రెడ్డి, టి.అనిల్‌రెడ్డి, మండల నాయకులు దాసరి బాబు, ఎం.లాలయ్య, వంగ వెంకట్‌రెడ్డి, శామీర్‌పేట సొసైటీ వైస్‌ఛైర్మన్ ఎం.ఐలయ్యాయాదవ్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ భాస్కర్‌యాదవ్, నిర్వాహకులు, పలువురు మేడ్చల్ నియోజకవర్గంలోని మాజీ మేయర్లు, మాజీ మున్సిపల్ ఛైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మండలంలోని సర్పంచులు

**చేవెళ్ల, డిసెంబంర్ 14, ప్రభాతవార్త**

చేవెళ్ళ మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పోటా పోటీగా సాగింది.ఆదివారం ఉదయం 7 గంటల నుండి 1 గంట వరకు పోలింగ్ జరిరింది. మద్యాహ్నం రెండు గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంచారు. సర్పంచుల ఓట్ల లెక్కింపు రాత్రి వరకు కోనసాగింది. ఓట్లు లెక్కిస్తున్న సమయంలో అభ్యర్థుల్లో తీవ్ర టెన్షన్ నెలకొంది.చేవెళ్ళ మండలంలో 25 గ్రామ పంచాయతీలు ఉండగా రెండు పంచాయతీలు చన్‌వల్లి, మిర్జాగూడ గ్రామాలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగిలిన 23 గ్రామ పంచాతీలకు 70 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటి పడ్డారు. మొత్తం 210 వార్డులు ఉండగా 35 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 183 వార్డులకు ఎన్నికలు జరిగాయి. 469 మంది వార్డు సభ్యులు పోటి పడ్డారు. మిగిలిన 23 గ్రామ పంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో సింగప్పగూడ సర్పంచ్‌గా ఇటికపల్లి రవి,గోల్లగుడ సర్పంచ్‌గా చెవుల నిర్మళ, నాంచేరి సర్పంచ్‌గా పి.అశోక్,ఖానాపూర్ సర్పంచ్‌గా గజ్జగాని సిందూర వెంకటేష్, తలారం సర్పంచ్‌గా లక్ష్మీ ప్రసన్న శేఖర్,బస్తెపూర్ సర్పంచ్‌గా లక్ష్మీ ప్రవీణ్,రేఘడి ఘనాపూర్ సర్పంచ్‌గా తిప్పని మాదవి రాంరెడ్డి,హస్తేపూర్ సర్పంచ్‌గా జ్యోతి భూపాల్‌గౌడ్, అల్లావాడ సర్పంచ్‌గా జుట్టు లావణ్య యాదయ్య,ఎన్కేపల్లి సర్పంచ్‌గా బోమ్మిడి మహిపాల్‌రెడ్డి,కుమ్మెర సర్పంచ్‌గా చెన్నోల్ల అనురాధ,గోల్లపల్లి సర్పంచ్‌గా శ్రీనివాస్‌గౌడ్,రావులపల్లి గ్రామ సర్పంచ్‌గా రాంచంద్రయ్యగౌడ్, తంగడ్‌పల్లి సర్పంచ్‌గా పామేన రాములు, న్యాలట సర్పంచ్‌గా బుచ్చయ్య, దేవరంపల్లి సర్పంచ్‌గా బచ్చంగారి మనీల నరహరిరెడ్డి,కౌకుంట్ల సర్పంచ్‌గా బార్లపల్లి మల్లారెడ్డి,అతారం గ్రామ సర్పంచ్‌గా జుట్టు రామస్వామి, ఆలూర్ సర్పంచ్‌గా భాగ్య శేఖర్‌గౌడ్,గుండాల సర్పంచ్‌గా బుచ్చిరెడ్డి,ఈర్లపల్లి మిత్తంగి లావణ్య రాజశేఖర్ గౌడ్, కమ్మెట సర్పంచ్‌గా పద్మమ్మ క్రిష్ణాగౌడ్, ముడిమ్యాల సర్పంచ్‌గా శ్రీనివాస్‌లు గెలుపొందారు.

## అంబేద్కర్‌కు నిత్యపూల కార్యక్రమం నిర్వహిస్తాం




**ఘట్‌కేసర్‌లో అంబేద్కర్‌కు నివాళులు అర్పించి రాజ్యాంగపీఠికపై ప్రమాణం చేస్తున్న ఆర్‌టిఏ సభ్యులు జైపాల్‌రెడ్డి, మహేశ్‌గౌడ్**

**ఘట్‌కేసర్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని సమాజహితం కోసం కృషి చేయాలని మేడ్చల్ జిల్లా ప్రాంతీయ రవాణా అథారిటీ (ఆర్‌టిఏ) సభ్యులు భీమిడి జైపాల్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 244వ వారం నిత్యపూల మాళ కార్యక్రమం నిర్వహించారు.

పిబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్‌టిఏ బోర్డు సభ్యులు బీమిడి జైపాల్‌రెడ్డి, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్‌లు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలో అంటరానితనం, కులవివక్షపై అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు.

అంబేద్కర్ ఎంతో కష్టపడి కొలంబియా విశ్వవిద్యాలయం నుండి న్యాయపట్టా, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ సహా బహుళ డిగ్రీలను పొందారని గుర్తు చేశారు. కుల ఆధారిత వివక్షత, సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రాథమిక హక్కులను, నిబంధనలను చేర్చడానికి నిర్ధారించడం ద్వారా భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. తూంకుంటలో కూడా ప్రతివారం అంబేద్కర్ విగ్రహానికి నిత్యపూల కార్యక్రమం నిర్వహించేందుకు కృషి చేస్తామని జైపాల్‌రెడ్డి తెలిపారు. అనంతరం గురు ఘాసిదాస్ 269వ జయంతి సందర్భంగా బాలాజీ ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించగా పీబిఐ సమన్వయకర్త అరుణ్‌కుమార్ గురు ఘాసిదాస్ జీవిత చరిత్రను తెలియజేశారు. 'మహిళలు సాధించిన పురోగతి స్థాయిని బట్టి నేను సంఘం పురోగతిని కొలుస్తాను. మహిళల సహకారం లేకుండా ఐక్యత అర్థరహితం. చదువుకున్న మహిళలు లేకుండా విద్య ఫలించదు.

మహిళల బలం లేకుండా ఆందోళన అసంపూర్తిగా ఉంటుందని' అని అంబేద్కర్ చెప్పిన మాటలను లలిత్ సూక్తిగా గుర్తు చేశారు. ఈసందర్భంగా అందరూ భారత రాజ్యాంగపీఠికపై ప్రమాణం చేశారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, ఘణాపూర్ మాజీ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, ఆర్.శ్రీనివాస్‌యాదవ్, కె.నర్సింగ్‌రావు, ఎం.మణికంఠ, చల్లాపురం నారాయణ, మోత్కుపల్లి శ్రీనివాస్, కె.భరత్‌కుమార్, జి.అంజయ్య, బి.గణేశ్‌గౌడ్, బి.సురేశ్‌గౌడ్, కె.రాజు, సి.నిఖిల్, ఇ.విష్ణు, జి.ప్రవీణ్, జె.అఖిల్, లలిత్ తదితరులు పాల్గొన్నారు.



**వెంకటాపూర్‌లో శ్రీ అయ్యప్ప స్వామి మహాపడిపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న భక్తులు.**

## ఘనంగా మహాపడి పూజోత్సవ వేడుకలు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 14, ప్రభాత వార్త: పోచారం సర్కిల్ వెంకటాపూర్‌లో శ్రీ అయ్యప్ప స్వామి మహాపడిపూజోత్సవ వేడుకలు ఆదివారం కన్నుల పండుగగా భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలాధారణభక్తులు నిర్వహించారు. గ్రామ మాజీ ఉప సర్పంచ్ కట్టా సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజ వేడుకలు జరిగాయి. గురుస్వామి ఊదారి దర్శన్ సమక్షంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మహాగణపతి పూజ, నెయ్యాభిషేకం, ఫలాభిషేకం వంటి పూజలతో పాటు అయ్యప్ప మాలాధారణ అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని భక్తితో కొలుస్తూ పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ పూజలు చేశారు.

## జనవరి 25న గట్టుమైసమ్మ జాతర



**సమావేశంలో పాల్గొన్న ఆలయ ఈఓ భాగ్యలక్ష్మి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు**

**ఘట్‌కేసర్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి ఘట్‌కేసర్‌లో జనవరి 25వ తేదీన శ్రీగట్టుమైసమ్మ అమ్మవారి జాతర నిర్వహించాలని నిర్ణయించారు. పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని మండపంలో ఆదివారం ఆలయ కార్యనిర్వహణాధికారిణి లగడపాటి భాగ్యలక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పనిబాట్లోలు హాజరై అమ్మవారి జాతర నిర్వహణపై చర్చించారు. ప్రతిరెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఊర్ల పండుగను జనవరి 11వ తేదీన జరపాలని తీర్మాణం చేయగా జనవరి 25న గట్టుమైసమ్మ తల్లి జాతరను నిర్వహించాలని అందరి సమక్షంలో నిర్ణయించారు. జాతర ఉత్సవానికి అవసరమైన ఏర్పాట్లు చేసి పండుగను నిర్వహించేందుకు ఉత్సవ కమిటీని నియమించాలని పలువురు నాయకులు సూచించారు. మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, సహకార సంఘం మాజీ ఛైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు, షేక్‌జహంగీర్, మాజీ వార్డుసభ్యులు మామిండ్ల ముత్యాలుయాదవ్, బొక్క ప్రభాకర్‌రెడ్డి, నాయకులు కట్ట జనార్దన్‌రెడ్డి, ముల్లి జంగయ్యయాదవ్, ఉల్లి అంజనేయులు, బొక్క విష్ణువర్ధన్‌రెడ్డి, గ్యార బాలయ్య, మైసయ్య, రొడ్డ యాదగిరి, సత్యనారాయణ, కిష్టయ్య, శ్రీశైలం, సుదర్శన్‌రెడ్డి, బాల్‌రాజ్, శ్రీరాములు, అంజనేయులు, శరత్, నాగేశ్, జగన్, శ్రీనివాస్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్‌లో ఘట్‌కేసర్ సొసైటీ డైరక్టర్లు, రైతులు

**ఘట్‌కేసర్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో ఘట్‌కేసర్ మండలానికి చెందిన రైతులు, సొసైటీ డైరక్టర్లు పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లా సహకార అధికారి వెంకట్‌రెడ్డి ఆదేశాల మేరకు డిసిఓ ఉద్యోగి కడప ఈశ్వర్ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్



**గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొన్న సొసైటీ ఛైర్మన్ రాంరెడ్డి, డైరక్టరు**

రైతు సేవా సహకార సంఘం ఛైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డితో పాటు డైరక్టర్లు, రైతులు గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్‌లో జరుగుతున్న రైజింగ్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు మేడ్చల్ జిల్లా సహకార శాఖ ద్వారా సొసైటీ నుంచి రైతు ప్రతినిధులను తీసుకువెళ్లారు. 3 యూనివర్సిటీల నుంచి విద్యార్థులు రాగా రైతుల సమావేశం నిర్వహించగా ఆర్టీసీ బస్సులో ఇక్కడి నుంచి 40 మంది హాజరై వ్యవసాయం ప్రాధాన్యతపై వివరించిన అంశాలను తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, జిల్లాల పోచిరెడ్డి, కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచులు నానావత్ రూప్‌సింగ్‌నాయక్, నల్లోళ్ల యాదగిరి, మాజీ ఎంపిటిసి మేకల పద్మారావు, సీనియర్ పాత్రికేయులు పిట్టల శ్రీశైలం, గురుకుల్ పరిరక్షణ సమితి కన్వనర్ అంకం సురేశ్‌కుమార్ యాదవ్, సందుపట్ల జీవన్‌రెడ్డి, మొల్గురం జంగయ్య, చిలుగూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాబురావు కుటుంబానికి భద్రారెడ్డి రూ.50వేలు ఆర్థికసాయం



**ఆర్థికసాయం అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు**

**ఘట్‌కేసర్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** ఇటీవల మృతిచెందిన బిఆర్ఎస్‌పార్టీ ఘట్‌కేసర్ మున్సిపల్ ఉపాధ్యక్షులు గంధమల బాబురావు కుటుంబానికి మల్లారెడ్డి హెల్త్ సిటి ఛైర్మన్ డాక్టర్ చామకూర భద్రారెడ్డి రూ.50 వేలు ఆర్థికసాయం చేశారు. స్వర్గీయ బాబురావు కుటుంబ పరిస్థితిని తెలియజేసిన స్థానిక బిఆర్ఎస్ నాయకుల విజ్ఞప్తి మేరకు భద్రారెడ్డి నగదును పంపించారు. ఈమేరకు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా ఆర్థికసాయం అందజేశారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని బాబురావు నివాసంలో ఆదివారం ప్రథమ మాసికం నిర్వహించిన సందర్భంగా వెంకట్‌రెడ్డితో పాటు స్థానిక నాయకులు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన కూతుళ్లు లక్ష్మిమానస, మృదినిలకు చెరి రూ.25 వేయిల చొప్పున రూ.50 వేలు నగదును అందించారు. మాజీ ఎంపిటిసి జంపాల రమేశ, నాయకులు వరికుప్పల లింగస్వామి, ఈడెం చంద్రశేఖర్, మల్లేశ తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ రెండోదశ ఎన్నికల ఫలితాలు

**మొయినాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలో 19 గ్రామ పంచాయితీలకు రెండోద సర్పంచ్ ఎన్నికలు జరిగాయి, ఎన్నికల్లో 19 సర్పంచ్ స్దానాలకు 50 మంది పోటీ చేశారు, 166 వార్డులు ఉండగా అందులో 160 వార్డులకు ఎన్నికలు జరిగాయి 484 మంది వార్డు సభ్యులు పోటీచేశారు.

### గెలుపొందిన సర్పంచ్‌లు

కుద్బుధీన్‌గూడ మహమద్ పాష రింగు గుర్తు, కనకమామిడి అంతిరెడ్డిగారి శ్రీదివ్య, కేతిరెడ్డిపల్లి గోడుగు యాదయ్య,మోత్కూపల్లి యోనగల్లా సంపూర్ణ,చిన్నమంగళారం తలారి లక్ష్మి,శ్రీరామ్‌నగర్ ఎర్రుల గీత, అప్పరెడ్డిగూడ కుప్పె పద్మ, తోల్కట్ట మోంద్ర రజిత,ఎత్బార్‌పల్లి చింతకింది ప్రవీణ్ రెడ్డి,నక్కలపల్లి మంగళారం యాదయ్య ,వెంకటాపూర్ రమిడి అర్చన,చందానగర్ తోక మురళిక్రిష్ణ, రెడ్డిపల్లి షాపూరం రాజు (మాణిక్యం), ఎల్కగూడ మోకిల ప్రణవి, మేడిపల్లి మార్కపురం శ్రీనివాస్, అమ్డాపూర్ మద్యపాగ క్రిష్ణ , బిఆర్ఎస్ 352 ఆధిక్యం,కాశింబౌలి మాడి రాజేందర్ రెడ్డి, బాకారం వెంకటేష్ గౌడ్ ,నాగిరెడ్డిగూడ కీసర పద్మమ్మ.

# మేకగూడలో మద్యం పంచని మాస్ లీడర్

**రికార్డ్ సృష్టించిన మహిళ సర్పంచ్ భర్త రమావత్ రాజు నాయక్**



మాజీ ఎమ్మెల్యేని కలిసిన సర్పంచ్ భర్త రాజు నాయక్

**నందిగామ, డిసెంబరు 14, ప్రభాతవార్త :** ఎన్నికలంటేనే మందు.. విందు.. వినోదం..ఏ ఊర్లో చూసిన..ఎక్కడ చూసినా పండగ వాతావరణం. ఉదయం టిఫిన్.. మధ్యాహ్నం భోజనం..రాత్రికి చికెన్ బిర్యాని , బీర్ లేదా క్వాటర్. ఎలాగైనా సర్పంచ్ కుర్చీ దక్కించుకోవాలని ఓటర్లకు ఏరవేసి ఓటర్లను దేవుళ్ళుగా కొలిచి సాష్టాంగ నమస్కారాలు చేసి అడిగినవన్నీ ఇచ్చి ఖుషి చేస్తారు. ఇటీవల మేకగూడలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మాజీ ఎంపీటీసీ రమావత్ రాజు నాయక్ తన భార్య రమావత్ మారునాయక్ ను మేక గూడ సర్పంచ్ బరిలో నిలిపారు. నామినేషన్ మొదలు రిజల్ట్ వచ్చి విజయం సాధించేదాక రాజు నాయక్ అనుచర వర్గం మద్యానికి దూరంగా ఉండి ఓటర్లను ఆకర్షించి 60 ఏళ్ల చరిత్రను తిరగరాసి చరిత్ర కెక్కడం ఈ ప్రాంతంలో చర్చనీయాంశమైంది.

# అంతిరెడ్డిగూడలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి చుక్కెదురు

**నందిగామ, డిసెంబరు 14, ప్రభాతవార్త :** నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నేత జంగ నరసింహులు పంచాయతీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యారు. కొత్తగా అవతరించిన అంతిరెడ్డిగూడ సర్పంచ్ అభ్యర్థిగా తన సతీమణి జంగ లక్ష్మమ్మను పోటీ చేయించారు. ఆమెకు దీటుగా ప్రత్యర్థి అభ్యర్థి గడ్డల మంజుల గట్టి పోటీ ఇచ్చింది. నువ్వా నేనా రీతిలో ఉత్కంఠ బరితంగా సాగిన ఎన్నికల పోరులో గడ్డల మంజుల యాదగిరి స్వల్ప మెజార్టీతో గెలుపొందారు. సొంత ఇలాకలో నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి సతీమని ఓటమిపాలు కావడం పట్ల ఆ పార్టీ శ్రేణుల్లో అదో రకం వాతావరణం కనిపించింది.

# సాంకేతిక నష్టాలకు స్కాడాతో చెక్

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించడం ద్వారా విద్యుత్ ప్రసారంలో జరిగే సహజ నష్టాలను తగ్గించ వచ్చు. వాణిజ్య నష్టాలకు నివారణకు మీటరింగ్ లేని ప్రాంతాలను గుర్తించడం, విద్యుత్ దొంగ తనాలను పర్యవేక్షణ కేంద్రం నుంచే పసిగట్టే అవకాశం ఉంటుంది. దీంతో నష్టాలను గణ నీయంగా తగ్గించడమే లక్ష్యంగా ఎస్పీడీసీఎల్ ముందుకు వెళ్తోంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే సంస్థ పనితీరులో పారదర్శకత పెరగనుంది. నిర్వహణ ఖర్చులు తగ్గి, వినియోగదారులకు మరింత నాణ్యమైన, నిరంతరాయమైన విద్యుత్ సరఫరా అందించే ఆస్కారముంది. ఈ సమగ్ర విస్తరణకు అవసరమైన బడ్జెట్ అంచనాలు, టెండర్ ప్రక్రియలపై సంస్థ ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. భవిష్యత్తులో స్మార్ట్ మీటర్ల ఏర్పాటు,అడ్వాన్స్‌డ్ డిస్ట్రిబ్యూషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్(ఏడీఎంఎస్)కు పునాదిగా ఈ స్కాడా విస్తరణ ఉపయోగపడుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.

**డిమాండ్ తట్టుకునేలా ప్రణాళికలు..**

వేసవి డిమాండ్‌ను తట్టుకునే విధంగా ఇప్పటి నుంచే డిస్కంలు తమ కార్యాచరణను సిద్ధం చేసుకునే పనిలో ఉన్నాయి. అందులో భాగం గానే ప్రస్తుతం గ్రేటర్ పరిధిలో కొన్ని ప్రాంతా లకే పరిమితమైన స్కాడాను మరింత విస్తరిం పజేయాలని లక్ష్యంగా విద్యుత్ అధికారులు పెట్టుకున్నారు. వచ్చే ఏడాది మార్చిలోగా స్కాడా పరిధిలోకి మరిన్ని ఫీడర్లు, సబ్‌స్టేషన్లను అటాచ్ చేయనున్నారు. ప్రస్తుతం స్కాడా పరిధిలో 222.. 33/11 కేవీ సబ్ స్టేషన్లు ఉన్నాయి. త్వరలో మరో 146 సబ్‌స్టేషన్లను కూడా స్కాడా పరిధిలోకి తీసుకురావాలని చూస్తున్నారు. అలాగే ప్రస్తుతం స్కాడా పరిధిలో 1981.., 11 కేవీ ఫీడర్లు ఉన్నాయి. కాగా వీటికి అదనంగా త్వరలో మరో 953 ఫీడర్లను స్కాడా పరిధిలోకి తీసుకువచ్చేలా ఎస్పీడీసీఎల్ కసరత్తు చేస్తోంది. స్కాడా విస్తరణతో రియల్‌టైమ్ డేటా మానిట రింగ్, వోల్టేజ్, కరెంట్, లోడ్, ఫ్రీక్వెన్సీ వంటి పారామీటర్లను తక్షణమే చూసుకుని నష్టాలు తగ్గించుకునేలా ఏర్పాటుచేయనున్నారు. సబ్ స్టేషన్లకు వెళ్లకుండానే, నియంత్రణ కేంద్రం నుంచి సర్క్యూట్ బ్రేకర్లను గుర్తించి నష్ట నివారణను తగ్గించుకునేందుకు ఆస్కారముంది. అంతేకాకుండా సిబ్బంది భౌతికంగా ప్రమాదకర మైన ప్రదేశాలకు వెళ్లవలసిన అవసరాన్ని తగ్గించడం ద్వారా భద్రతను పెంచేలా ఈ వ్యవస్థ పనిచేయనుంది.



మణికొండలో బుల్కాపూర్ నాలాను పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నేతలు

# నాలా ఆక్రమణ వల్లే వరద ముప్పు

**నార్సింగి, డిసెంబరు 14 ప్రభాతవార్త :** మణికొండలో బుల్కాపూర్ నాలాను కాపాడు కుంటే వర్షాకాలంలో వరద ముప్పు నుంచి ప్రజ లను కాపాడుకున్నట్లవుతుందని బిఆర్ఎస్ నాయ కులు సీతారాం ధూళిపాళ, బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం పుప్పాలగూడ అపర్ణ జీనోస్ నుంచి బీరప్ప దేవాలయం వరకు ఉన్న మణికొండ లోని బుల్కాపూర్ నాలాను బిఆర్ఎస్ ప్రతినిదుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుల్కాపూర్ నాలా ఆక్రమణలకు గురవుతుండడం,పూడ్చివేస్తుండడం వల్లే వర్షాకాలం లో వరద నీరు ఇళ్లలోకి వచ్చి ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. బుల్కాపూర్ నాలాను కబ్జాల చెర నుంచి విడిపించి, పూర్వపు స్థితికి తీసుకొస్తే ఒక్క ఇంట్లోకి వరద నీరురాదని, సులువుగా మూసీ నదిలోకి వెళ్తుందన్నారు. పుప్పాలగూడ సర్వేనెంబర్ 362లో ఉన్న పులిచెర్లగడ్డ బఫర్‌జోన్‌కి అనుకూలంగా మూడు ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఇందులో ప్రజలకు అవసరమైన నిర్మాణాలు చేపట్టాలికానీ, బిల్డర్లకు అనుకూలం గా వినియోగించడం సరైన చర్య కాదని పేర్కొన్నారు. పుప్పాలగూడ సర్వే నెంబర్ 315.లో రూ.3 కోట్ల విలువ చేసే రెండు గుంటల ప్రభుత్వ భూమి ఎక్కడ ఉందో రెవెన్యూ అధికారులు హద్దులు గుర్తించి, ఫెన్సింగ్ వేయాలని డిమాండ్ చేశారు. వెంటనే రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు స్పందించి బుల్కాపూర్ నాలాను కబ్జాల నుంచి విడిపిం చాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్, లక్ష్మణ్‌రావ్, మల్లేష్, ఆరిఫ్, సుమ నళిని, కిరణ్, రమణమూర్తి, శ్రీధర్, దేవిప్రియ, బిందు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నగర్‌లో సమస్యలు పరిష్కరించాలని వినతి

**నార్సింగి, డిసెంబరు 14 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరే షన్ పరిధిలోని గణేష్‌నగర్‌లో డ్రైనేజీ, రోడ్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానికులు మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిని కలిసి విన్నవిం చారు. దీంతో రాజేందర్‌రెడ్డి సమస్యలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తానని మాట ఇచ్చారు. ప్రజల సమ స్యల పట్ల వేగంగా స్పందించే ప్రజానాయ కుడు ప్రకాశ్‌గౌడ్ ఉండడం వల్లనే రాజేంద్రనగర్ నియోజకవర్గం స్వల్పకాలంలోనే రాజధాని హైదరాబాద్ మహానగరానికి ధీటుగా అభి వృద్ధి జరిగిందన్నారు. ఎన్నికల వేళ్లే పార్టీలవారీగా రాజ కీయాలు చేసు కోవాలని, ఎన్నికల అనంతరం ప్రజల సమస్యల పరిష్కారమే పర మావధిగా పని చేయాలని ఎమ్మెల్యే పదేపదే మాకు సూచనలు చేశారని, అదేవిధంగా నడుచుకుంటున్నామని రాజేందర్‌రెడ్డి స్పష్టం చేశారు.

# రోడ్డు డ్రైనేజీ సమస్యలపై ప్రత్యక్ష పరిశీలన

**పేట్‌బషీరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని బజరంగ్ హిల్స్ (వెన్నలగడ్డ) కాలనీలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని కాలనీ వాసులు తెలియజేయడంతో, వారితో కలిసి కాలనీ అంతటా పర్యటించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్‌జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి. కార్యక్రమం లో గుమ్మడి మధు సుధన్, సంతోష్ కుమార్, సాయిబాబా, నరసింహ, రాజు, సబితా, అమరావతి, యాదమ్మ, లావణ్య, లక్ష్మి ్మ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే గ్రామాలకు మహర్దశ

**-మాజీ ఎమ్మెల్యే వై అంజయ్యయాదవ్ నాయకత్వంలో బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల జయకేతనం**
**-షాద్‌నగర్ నియోజకవర్గంలో 65 స్థానాలను కైవసం చేసుకున్న గులాబీ జెండా**
**-కేసీఆర్ సంక్షేమ పథకాలు, గ్రామాల అభివృద్ధిని విస్మరించని ఓటర్లు**
**-సర్పంచ్, ఉప సర్పంచులకు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఘన సన్మానం**

**షాద్‌నగర్, డిసెంబరు 14, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ నాయకత్వంలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు విజయకేతనం ఎగరవేశారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నూతన సర్పంచ్, ఉప సర్పంచ్లను సన్మానించిన సందర్భంగా మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో గులాబీ పార్టీ తన ప్రభంజనాన్ని సృష్టించింది అన్నారు. అధికార పార్టీకి బీఆర్ఎస్ గట్టి పోటీని ఇచ్చిందన్నారు షాద్ నగర్ నియోజకవర్గంలో 153 గ్రామపంచాయతీ స్థానాలకు గాను 65 స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించడం సంతోషకరమన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయంతో నాయకుల్లో కార్యకర్తల్లో రెట్టింపు ఉత్సాహం నెలకొందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పార్టీ నేతలు, కార్యకర్తలు తమదైన శైలిలో ప్రత్యర్థులను ఓడించేందుకు శ్రమించి ఉత్తమ ఫలితాలను సాధించారని అన్నారు. అధికార పార్టీకి బీఆర్ఎస్ గెలుపు గట్టి షాక్ ఇచ్చిందన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం అంటే బీఆర్ఎస్ పార్టీ అనే రీతిలో ఫలితాలను సాధించి గులాబీ పార్టీ తిరుగులేని శక్తిగా నిలిచిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు, పల్లె ప్రగతి ద్వారా జరిగిన అభివృద్ధిని గుర్తు చేసుకుని ప్రజలు బీఆర్ఎస్ వైపు నిలిచిందన్నారు. ఫరూఖ్ నగర్ మండలంలో 47 స్థానాలలో 18 మంది సర్పంచులుగా ఎన్నికై తమ సత్తాను చాటారు. కొందుర్గు మండలంలో 8, కొత్తూరు మండలంలో ముగ్గురు, నందిగామ మండలంలో 11 మంది, కేశంపేట మండలంలో 12 మంది, జిల్లేడు చౌదరిగూడ మండలంలో 13 మంది గులాబీ పార్టీ సర్పంచులుగా ఎన్నిక కావడం జరిగిందని, నియోజకవర్గంలో మొత్తంగా బీఆర్ఎస్ పార్టీకి 65 స్థానాలు వచ్చాయని అన్నారు. రానున్న రోజుల్లో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని నూతన సర్పంచ్, ఉప సర్పంచులకు సూచించారు. గ్రామ అభివృద్ధి ప్రధాన ఎజెండగా ముందుకు సాగాలన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటిన బీఆర్ఎస్ సర్పంచులను ఉపసర్పంచులను అభినందించి శాలువాతో సన్మానించారు.

# ధారూర్‌లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**ధారూరు, డిసెంబరు 14, ప్రభాతవార్త:** ధారూర్ మండల వ్యాప్తంగా 34 గ్రామపంచాయతీలు,286 వార్డు ఉన్నాయి. అందులో 5 గ్రామాల్లో ఏకగ్రీవం కాగా, 29 గ్రామాలలో పోలింగ్ జరిగింది. మండల మొత్తంలో 84.6 శాతం పోలింగ్ నమోదయింది. మండల పరిధిలోని కెరెల్లి పోలింగ్ స్టేషన్ కు జిల్లా అబ్జర్వర్ యాస్మిన్ భాష పరిశీలించారు. ధారూర్, నాగసమందర్, కెరెల్లి పోలింగ్ స్టేషన్లో వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న పరిస్థితుల ు సిఐలతో అడిగి తెలుసుకున్నారు. మండలంలోని మండల ప్రత్యేక అధికారి డిఎండబ్ల్యూ రాజేశ్వరి, ఎంపీడీవో నర్సింలు, ఎమ్మార్వో సజీద బేగం, ఎంపీఓ షఫీ ఉల్లాఖాన్ పోలింగ్ స్టేషన్ల ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

**-ధారూర్ మండల సర్పంచులు వీరే...**

నాగసాన్‌పల్లి - పాశం రేఖ (ఇండిపెండెంట్ అభ్యర్థి), అల్లాపూర్- మంత్రి విజయలక్ష్మి (157 ఓట్లు), నర్సాపూర్- బిర్లా రాజు (47), రాంపూర్ తాండ - నేనావత్ హిరి భాయ్ (బిఆర్ఎస్ 103),రాజుపూర్ - దివ్య కురువ (బిఆర్ఎస్) (2),కుమ్మరిపల్లి - వర్య దివ్య పందరి (కాంగ్రెస్ 135) ,మోమిన్ ఖుర్దు - ప్రభాకర్ గౌడ్ ( 33),అవుసుపల్లి- ఎన్నారం మహేష్ కుమార్ (ఏకగ్రీవం),ధర్మపూర్ - అనిల్ కుమార్ కాంగ్రెస్ ,అంపల్లి - అనంతయ్య (కాంగ్రెస్),పీసీఎం తండా - బాలు నాయక్ (ఏకగ్రీవం కాంగ్రెస్),తరిగోపుల - నాగసముందర్ - ,కొడాపూర్ కలాన్ - వడ్డే మాధవి (బిజెపి 67), గట్టేపల్లి - ఓగులపురం లక్ష్మి (బిఆర్ఎస్ 119),మోమిన్ కలాన్ - షబానా బేగం (టిఆర్ఎస్),నాగారం ,అంతారం - సువర్ణ (కాంగ్రెస్) ,కుక్కింద - పట్లోళ్ల మానెమ్మ (కాంగ్రెస్ 31),ము న్న ఎసోమారం - ,గురుదోట్ల- రాములు (ఏకగ్రీవం),అల్లీపూర్ - గొట్టిముక్కల వీరేశం (112 కాంగ్రెస్),చింతకుంట - చంద్రయ్య (బిఆర్ఎస్), ధారూర్ - ,ధారూర్ స్టేషన్ - సొమ్ల నాయక్ (బి ఆర్ ఎస్ 231),దోర్నాల్ - క్షత్రియ నాయక్ (కాంగ్రెస్),ఎబ్బ నూర్ - బ్యాగరి సమిత (కాంగ్రెస్),గడ్డమీది గంగారం - బంటు లక్ష్మి (బిఆర్ఎస్), హరిదాసు పల్లి - శ్రీకాంత్ గౌడ్ ,కెరెల్లీ - పద్మమ్మ (కాంగ్రెస్),మైలారం - శాంతి బాయ్ (టిఆర్ఎస్),రుద్రారం - ఉలెందర్ (బిజెపి),కొండాపూర్ కుర్ద్ - స్వాతి దయాకర్ రెడ్డి (కాంగ్రెస్),లక్ష్మీనగర్ తండా -పూజలు గెలుపొందారు.

# ఆమనగల్లులో గెలుపొందిన సర్పంచులు వీరే

**ఆమనగల్లు, డిసెంబరు14, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల పరిధిలోని 13 గ్రామపంచాయతీలకు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. కోనాపూర్ సర్పంచు పదవికి బెల్లంకొండ శ్రీలత ఏకగ్రీవమవడంతో మిగతా 12 స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట



నాగసముందర్‌లో పోలింగ్ స్టేషన్ లో ఓటు వేసేందుకు క్యూలైన్లో వేచి ఉన్న ఓటర్లు



కెరెల్లి పోలింగ్ స్టేషన్ను పరిశీలిస్తున్న అబ్జర్వర్ యాస్మిన్ భాష

వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. అనంతరం 3 గంటల నుండి కౌటింగ్ ప్రక్రియను ప్రారంభించారు. అనంతరం సర్పంచు పదవులకు ఎన్నికైన అభ్యర్థులకు ఎన్నికల అధికారులు ధృవీకరణ పత్రం అందజేశారు. కాగా స్వతంత్ర అభ్యర్థులు 4, కాంగ్రెస్3, బిఆర్ఎస్3, బిఆర్ఎస్-బిజెపి2, బిజెపి1 స్థానాలను కైవసం చేసుకున్నాయి.

# అభ్యంతరాలు...సూచనలు

* వార్డుల విభజనపై "రేపు జిహెచ్ఎంసి ప్రత్యేక కౌన్సిల్"
* డీలిమిటేషన్‌పై గళం వినిపించేందుకు కార్పొరేటర్లు సన్నదం
* విభజన వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్, బిజెపి నిలదీసే అవకాశం
* ఇప్పటికే పలు అభ్యంతరాలు వ్యక్తం చేసిన ఎంఐఎం
* ఐదురోజులుగా 1328 అభ్యంతరాలు స్వీకరించిన జిహెచ్ఎంసి

**హైదరాబాద్, డిసెంబరు 14,ప్రభాతవార్త:**

జిహెచ్ఎంసి విలీనం తర్వాత వార్డుల విభజన పై సభ్యుల అభిప్రాయాలు సేకరించేందుకు జిహెచ్ఎంసి ప్రత్యేక కౌన్సిల్ మీటింగ్ రేపు జరగ నుంది. దీంతో ఈ మీటింగ్‌లో తమ గళాన్ని విని పించేందుకు కార్పొరేటర్లు సన్నదం అవుతున్నారు. ఈనెల 9న వార్డుల విభజనపై గెజిట్ నోటిఫి కేషన్ విడుదల చేసిన జిహెచ్ఎంసి వారంపాటు ప్రజల నుంచి జీహెచ్ఎంసీ అభ్యంతరాలు స్వీకరి స్తోంది. ఇందులో వచ్చిన అభ్యంతరాలపై రేపు జరిగే సమావేశంలో సభ్యుల అభిప్రాయాలను తీసుకుని డీలిమిటేషన్‌కు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. అయితే విభజనను వ్యతిరేకిస్తూ బీజేపీ, ఎంఐఎం, బీఆర్ఎస్ కార్పొరేటర్లు అధికార కాంగ్రెస్‌ను నిలదీసే అవకాశం ఉంది. ఈకౌన్సిల్ తర్వాత 18న స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వ హించి 2026-27 వార్షిక బడ్జెట్‌పై చర్చించను న్నారు. అలాగే విలీనమైన సర్కిళ్లతో కలిపి రూపొందిస్తున్న బడ్జెట్‌పై చర్చ జరిగి, తర్వాత మరో కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తెలపను న్నారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీలోకి 27 పట్టణ స్థానిక సంస్థల విలీనం, వార్డుల డీలిమిటేషన్ పై కౌన్సిల్ లో బలంగా గళం విన్పించేందుకు బీజేపీ కార్పొరేర్లు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఒక వర్గానికి రాజకీయ ప్రయోజనాన్ని చేకూర్చేలా విభజన జరుగుతుందని ఇప్పటికే మేయర్, కమిషనర్‌ను కలిసి ఇష్టారాజ్యంగా జరుగుతున్న పునర్విభజనపై తమ గళాన్ని వినిపించారు.అలాగే కౌన్సిల్ సమావేశంలనూ పునర్విభజనపై నిరస నలు చేపట్టేందుకు బీజేపీ వ్యూహం సిద్ధం చేస్తు న్నట్లు తెలుస్తోంది. కాగా ఈనెల 10 నుంచి డీ లిమిటేషన్‌పై అభ్యంతరాలు స్వీకరణ ప్రారంభించ గా.. గత ఐదురోజుల నుంచి జిహెచ్ఎంసిలోని అన్ని సర్కిళ్లలో కలిపి 1328 అభ్యంతరాలను స్వీకరించారు. అందులో 10న -40, 11న -280, 12న-373,13న -408, 14న (ఆదివా రం) 227 అభ్యంతరాలను ప్రత్యేక కౌంటర్ల ద్వారా స్వీకరించారు.

**షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరుగుతాయా?**

వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 10వ తేదీతో జీహెచ్ఎంసీ పాలక మండలి అధికార గడువు ముగియనున్నందున జీహెచ్ఎంసీకి మళ్లీ షెడ్యూల్ ప్రకారం కార్పొరేషన్‌కు ఎన్నికలు నిర్వహిస్తారా? అన్న ప్రశ్నకు ఛాన్స్ లేకపోవచ్చునన్న సమా ధానాలు వస్తున్నాయి. ఫిబ్రవరి 10 తర్వాత స్పెషల్ ఆఫీసర్ పాలనను తీసుకువచ్చి, ఇప్పటికే ప్రతిపాదించి, మంజూరు చేసిన అభివృద్ధి పను లను పరిగెత్తించాలని సర్కారు భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా వార్డుల విభజన పూర్త య్యాక గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మూడు పోలీసు కమీషనరేట్లకు మూడు ముక్కలుగా జీహెచ్ఎంసీని విభజించాలన్న సాధ్యాఅసాధ్యా లను సర్కారు పరిశీలిస్తున్న సంగతి తెల్సిందే. ఈ విషయంపై స్పష్టమైన నిర్ణయం తీసుకునేందుకు సమయం పట్టనున్నందున జీహెచ్ఎంసీకి ఇప్పట్లో ఎన్నికలు జరిగే అవకాశాల్లేవని తెలుస్తుంది. పైగా సిటీలో ఏడాది క్రితం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపన చేసిన




పనులు సైతం ముందుకు సాగకపోవటంతో మరో ఏడాది సమయం తీసుకుని, పనులు విజిబిలిటీ స్థాయికి వచ్చిన తర్వాతే జీహెచ్ఎంసీ ఎన్నికలు నిర్వహిం చాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది.

# జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి నీరు

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

**బంజారాహిల్స్, డిసెంబరు 14, ప్రభాతవార్త**

జలజీవన్ మిషన్ ద్వారా పత్రి ఇంటికి నీటిని అందిచేందుకు మోడి ప్రభుత్వం కృషి చేస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఎమ్మార్సీ కాలనీ, వినాయక్ నగర్, ఫిల్మ్‌నగర్‌లో ఆదివారం ఆయన ఖైరతా బాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డితో కలిసి పవర్‌బోర్లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేం దుకు అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫార్మేషన్(అమృత్) 2.0 పథకం ద్వారా నగర ప్రాంతాల్లో నీటి సరఫరా, వాటర్ బాడీస్ పునరుజ్జీవం కోసం మోడి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నగరంలో ప్రతి ఇంటికి నీటి కనెక్షన్, సీవరేజ్ నిర్వహణ దీని ముఖ్య ఉద్దేశ మన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జల్



పవర్ బోర్‌ను ప్రారంభించి మహిళకు నీటి బిందెను ఎత్తుతున్న కిషన్‌రెడ్డి

జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మౌలిక సదుపాయల రూపకల్పన, ప్రజల చెంతకు చేర్చడంలో కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందుం టుందన్నారు. కార్య క్రమంలో జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి,రెవెన్యూ, జలమండలి, సివిల్ సప్లై అధికారులు, బీజేపీ నేతలు బద్దం మహి పాల్‌రెడ్డి, జూబ్లీహిల్స్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ముద్దంగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిరాభివృద్ధికి మౌలిక వసతుల కల్పన ముఖ్యం

**బంజారాహిల్స్, డిసెంబరు 14, ప్రభాతవార్త :**

పురపాలికల చేరికలతో విస్తరించనున్న హైదరా బాద్ మహానగరంలో మౌలిక వసతుల రూపకల్పన తోనే సవాళ్లను అధిగమించవచ్చని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ డెవలపర్స్ అసోసి యేషన్ వార్షిక సమావేశాన్ని ఆదివారం బంజారా హిల్స్‌లోని ఒక హోటల్‌లో నిర్వహించారు. సమా వేశానికి విశ్రాంత ఐఏఎస్‌లు ఎస్.కె.జోషి, ఎల్వీ సుబ్రమణ్యం, అర్బన్ ఎక్స్‌పర్ట్ మహీప్‌సింగ్‌థాపర్, సెక్యూరిటీ ఎక్స్‌ఫర్ట్ డాక్టర్ కె.రమేష్‌బాబు, తెలం గాణ డెవలపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్వీ సుబ్ర మణ్యం మాట్లాడుతూ, నగర విస్తరణలో అనేక సవాళ్లు ఉంటాయని, వాటిని ఖచ్చితమైన ప్రణాళిక తో ఎదుర్కోవాన్నారు. అర్బన్ డెవలప్‌మెంట్ అనేది పెద్ద సవాల్. అందరం వర్తమాన కాలం గురించి ఆలోచన చేస్తాం. రేపటి సంగతి గురించి ఆలోచిం చం, సాహసంతో ముందుకు అడుగు వేయాలి, కొంత త్యాగబుద్ధి ఉంటే సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు.ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న నగరాల్లో హైదరాబాద్ ఒకటిగా ఉంది. అర్బన్ ఏరియాలో జీవించాలంటే పర్ క్యాపిటా ఖర్చు ఎక్కువని ఆయన తెలిపారు. ఎంసీహెచ్ నుంచి జీహెచ్ఎంసీగా మారిన తరువాత వచ్చిన అనుభవాలను, కలిపిన ప్రాంతాలు ఏ విధంగా అభి వృద్ధి చెందాయో గమనించాలని సూచించారు. రాజ కీయ పార్టీల్లోనూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉం డాలి. ఇలాంటి బృహత్తరమైన కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యం ఎంతో




**తెలంగాణ డెవలపర్స్ అసోసియేషన్ సమావేశంలో వక్తలు.**

ముఖ్యమన్నారు.ఎస్.కె.జోషి మాట్లాడుతూ.. అత్యంత ఎక్కువ జనాభా ఉన్న నగరాల్లో ఢిల్లీ, కోల్‌కత్తా, ముంబై, చెన్నై తరువాత హైదరాబాద్ ఉందన్నారు. కొత్తగా చేరిన పురపాలిక లతో దాదాపు 2 వేల కిలోమీటర్లలో నగరం విస్త రించనుందన్నారు. అమరావతి సైతం ఇప్పుడు అదే తరహాలో విస్తరిస్తుంది. అయితే సాంకేతికతను, ఏఐను వినియోగించుకోవడంతోపాటు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాల న్నారు. అన్ని ప్రభుత్వ సంస్థలు సమన్వయంతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రవాణా వ్యవస్థ, ప్రజల జీవనశైలికి అనుగుణంగా అవసర మైన ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని సూచించారు. గ్రీన్ ఏరియాలను పెంచడంతోపాటు వేస్ట్ మేనేజ్‌మెంట్ సిస్టంపై దృష్టి పెట్టాలన్నారు. జీవీ రావు మాట్లా డుతూ.. హైదరాబాద్‌లో ఈ ఏడాది 70వేల ఫ్లాట్లు విక్రయించామని, ప్రతి ఏడాది 6 శాతం పెరుగుదల ఉందన్నారు. పూణే తరువాత అత్యధిక విక్రయాలు జరుగుతున్న నగరం ఇదేనన్నారు. తాజాగా హైదరాబాద్‌లో జరిగిన వేలం విక్రయాలు రానున్న రోజుల్లో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ తీరును మరింత పెంచేలా స్పష్టం చేస్తున్నాయన్నారు. భవి ష్యత్ నగర అభివృద్ధి ప్రణాళిక విషయానికి వస్తే, ముందుగా 50 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణానికి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఉండాలని సూచిస్తున్నామని, పరిశ్రమలకు అనుకూలంగా అవసరమైన అన్ని మౌలిక వసతులు, భవిష్యత్ జనసాంద్రతను అంచనా వేస్తూ పాఠశాలలు, ఆసుపత్రులు వంటి సామాజిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలన్నారు. ఇలాంటి అభివృద్ధి నమూనానే నవి ముంబాయి అభివృద్ధిలో అనుసరించారని ఆయన తెలిపారు.